28/1/57

GOLKONDA PATRIKA
HYDERABAD-Dn.

చందా వివరాలు:	సంపుటము 10
సంవత్సరమునకు 25-0-0	సంచిక 21
అర్ధ " 13-0-0	పేజీలు 4
మూడుమాసాలకు 6-12-0	విడిపత్రిక 0 1-0

హైదరాబాద్ 28-1-1957 సోమవారము

Estd. 1925 R 3d 2H 45

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

యువకుని ఆత్మహత్య

హైదరాబాద్, జనవరి 27: ఎం.ఎల్.ఏ. లక్డీకాపూల్‌లో పనిచేసే 23 ఏండ్ల రాజేంద్రారెడ్డి అనేవ్యక్తి తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు. ఇతడు రెండు పనేళ్లకు పైగా టెలిఫోన్ కేంద్రం పనిచేస్తూ పెళ్ళయిన స్త్రీతో సంబంధాలు పెట్టుకొన్నాడట. ఆతని పట్టించాలని ఆ స్త్రీ తనయింటికి రావలసిందిగా ఆహ్వానించి పోలీసులకు అప్పగించేస్తానేతంతో గదిలోపెట్టి తాళం వేసింది. ఆగదిని తరువాత తెరచిచూసేసరికి అతడు ఉరివేసుకొని చనిపోయిఉన్నాడు.

పరాజయంతప్పదనితేలడంతో దౌర్జన్యాలకుదిగినకమ్యూనిస్టులు

జంట నగరాలలో రిపబ్లిక్ దినోత్సవం

గవర్నరుచే సైనిక పోలీసు అధికారులకు పతకాల బహూకరణ

హైదరాబాద్, జనవరి 27

ఇక్కడ రిపబ్లిక్ దినోత్సవ వేడుకలలో ముఖ్యాంశాలు సైనిక, పోలీసు, నేషనల్ కేడెట్‌కోర్ కవాతు ప్రదర్శన, నాల్గు వేలకు పైగా పిల్లల ర్యాలి, గవర్నర్ త్రివేది సైనిక వందనాన్ని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో స్వీకరిస్తే ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఫతేమైదాన్‌లో జరిగిన పిల్లల ర్యాలీకి అధ్యక్షత వహించారు.

పరేడ్ గ్రౌండ్స్‌లో సైనిక, పోలీస్, ఎన్. సి. సి. నిర్దేశించిన గవర్నర్ ఈ మూడింటి విభాగాల కవాతు బృందాలు ఇవితరస్పర్ధ ఆశీర్వాదాలని ఈ మూడు సమైక్యంగా పనిచేయడంవల్లనే ఉత్తమ ఫలితాలు సాధించగలమని అన్నారు.

దేశం స్వాతంత్ర్యం పొందిన నాటినుండి మన సైన్యం వహించిన పాత్ర ప్రశంసనీయమైనది. యుద్ధకాలంలోను శాంతికాలంలోను మన సైన్యం శాంతిగా సేవచేసినది అని అన్నారు వీరు. పోలీసు నిష్పక్షపాతంగా శాంతి భద్రతల పరిపాలనలో [illegible] పోలీసుశాఖ అధికారం విశేష శాఖ్యతా గర్వక సైనికదని వివరించారు-

కేడెట్లకూర్చిగవర్నరు మహిళా రక్షణ దళాలకు భవిష్యత్తులో అధికారులు కాబోయేవారు వీరేనని ఇప్పుడు అలవరచుకొనే శిక్షణకలిసి కష్టపుగా వ్యవహరించడం మన్నుకు ఉత్తమ గుణాలు నూరు జీవితంలో ఉపయోగకారి కాగలదని అన్నారు. కోర్ సభ్యులుగా నేర్చుకొన్నవి సరిగా అమలు జరిపిన జీవితంలో వారికి విజయం తథ్యం కాగలదని వివరించారు-

తర్వాత గవర్నర్ పతకధారులకు సైనిక, పోలీస్, ఎన్. సి. సి. సిబ్బందికాలను ఇచ్చారు:- సుబేదార్ మహమ్మద్ ఇబ్రాహీం (కవాతు బ్రాన్ రెజిమెంట్) వీరచక్ర, సుబేదార్ షేక్ భాదర్ సాహెబ్ (కవాతు బ్రాన్ రెజిమెంట్) వీరచక్ర, కెప్టెన్ తుకారాం (ఫీల్డు కంపెనీ ఇంజినీర్) అశోకచక్ర మూడవ శ్రేణి వింగ్ కమాండర్ దేవ సుబ్బయ్య వీరచక్ర స్క్వాడ్రన్ లీడర్ నరసింహమూర్తి వీరచక్ర శ్రీ మల్లికార్జునరావు శ్రీ శరణి ప్రసాద్ పోలీస్ జిల్లా సూపరింటెండెంట్లు పోలీస్ మెడల్‌లు.

ఇన్‌కమ్ టాక్సు శాఖ, యూనివర్సిటీ, మునిసిపల్ కార్పొరేషన్‌లు తమతమ పాఠశాల విద్యార్థులు రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు జరుపుకున్నాయి. ఈనాటి కార్యక్రమాలలో ఇంకా పేర్కొనదగినవి గవర్నర్ రాజభవన్‌లో ఇచ్చిన విందు ఆంధ్రయువతీ మండలివారి సాంస్కృతిక కార్యక్రమాలు సాయంత్రం బాణసాంచా కాల్పులు దీపాలంకరణ జరిగినవి.

[4 వ పేజి చూడుడు]

పార్లమెంటు స్వల్పకాల సమావేశం

భద్రతా మండలి తీర్మానం దృష్ట్యా ఏర్పడినపరిస్థితిచర్చకై అభ్యర్థన

కలకత్తా, జనవరి 27

భద్రతామండలి కాశ్మీర్ పై చేసిన తీర్మానం దృష్ట్యా ఎర్పడిన పరిస్థితిని చర్చించుటకై పార్లమెంటు స్వల్పకాల సమావేశాన్ని జరుపవలసిన కోరుతూ హిందూ మహాసభ అధ్యక్షులు ఎన్. సి. ఛటర్జీ ఎం. పి. ప్రధానిని కోరారు. భద్రతా మండలి చేసిన తీర్మానం భారత వ్యతిరేకంగా జరిగిన కుట్రకు నిదర్శనమని ఇండియా కేసును మండలి సభ్యులు సరిగా అర్థం చేసుకొనలేదని ఈ విషయం ప్రధానికి పంపిన టెలిగ్రాంలో వివరించారు.

సైనిక అధికారి ఆత్మహత్య

హైదరాబాద్, జనవరి 27

హిమాయత్‌నగర్ ఎన్. సి. సి. క్యాంపుకు సంబంధించిన సైనిక అధికారి కెప్టెన్ గురుబక్ష్ సింగ్ నిన్న ఉదయం తనగుడారంలో మరణించి పడిఉన్నారు. వీరిముఖంపై తుపాకిగుండువల్ల కలిగిన గాయంనుండి రక్తం స్రవిస్తూఉన్నది.

పోలీసులు ఇది ఆత్మహత్యఅయి ఉంటుందని అనుమానిస్తున్నారు ఇతను ఎక్కువగా ఆర్థిక ఇబ్బందులలోచిక్కుకొని ఉన్నాడని తనసహాధ్యాయులతోనే కాలక్షేపం చేస్తున్నట్లు తెలుస్తున్నది.



మొన్న హైదరాబాదులో డేంజ్ బ్రాన్ ట్రాక్టర్ ప్రదర్శించబడినప్పుడు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నరోత్తమరెడ్డి ట్రాక్టర్ ప్రాధాన్యతను గురించి ప్రసంగిస్తున్న దృశ్యం.

పొరుగుదేశాలనే దృష్ట్యా కాశ్మీర్‌పై

పెద్దనిర్ణయాన్ని గైకొనాలి

భారత, పాకిస్తాన్ నాయకులకు పాక్ హైకమీషనర్ జియాఉద్దీన్ విజ్ఞప్తి

'ప్రతీక్షచర్చలకు మేము సిద్ధమే'

బొంబాయి, జనవరి 27

మనం పొరుగువారిగా ఉంటున్నామనే అంశాన్ని దృష్టిలో ఉంచుకొని కాశ్మీర్ సమస్యను పరిష్కరించడానికి ఒక "పెద్దనిర్ణయాన్ని" గైకొనవలసిందిగా ఇండియాలోని పాకిస్థాన్ హైకమీషనర్ శ్రీ జియాఉద్దీన్ నేడు భారత, పాకిస్థాన్ నాయకులను కోరారు.

నేడిక్కడికివచ్చిన పాక్ హైకమీషనర్‌ను ఆ'పెద్దనిర్ణయం' ఏమిటని ప్రశ్నించగా యిలా అన్నారు: "కాశ్మీర్ మీదగ్గరఉండిగనుక మీరైభరిని మార్చుకోవాలి, గత అనేకసంవత్సరాలుగా ప్రత్యక్ష రాయబారాలతో పరిష్కారానికి సర్వే అవకాశం ఉన్నా అలాజరగక మేము ఈసమస్యను ఐక్యరాజ్యసమితి ముందుకుతీసుకొనిపోవడవలసివచ్చిన పరిస్థితికి విచారిస్తున్నాను. కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు నిర్ణయం వలననే మేము ఈ సమస్యను సమితికి నివేదించవలసి వచ్చింది. ప్రత్యక్ష రాయబారాలకు మా దేశం సిద్ధమే. అయితే భద్రతామండలిలో శ్రీ కృష్ణమీనన్ చెప్పినదే భారత ప్రభుత్వ అభిప్రాయమైతే అట్టి ప్రత్యక్ష చర్చలకు అవకాశంలేదు."

కాశ్మీర్ భవిష్యత్తు ఆ రాష్ట్ర రాజ్యాంగ పరిషత్తుచే అంతిమంగా నిర్ణయించబడుతుందని శ్రీ కృష్ణమీనన్ భద్రతా మండలి ఏమూలేశములో చెప్పారు.

సిరియా ప్రెసిడెంట్ తిరుగుప్రయాణం

బొంబాయిలో వీడ్కోలు

బొంబాయి, జనవరి 27

సిరియా ప్రెసిడెంట్ కువాట్లీ 10 రోజులపాటు అధికారికంగా భారతదేశం పర్యటించిన తరువాత నేటి ఉదయం విమానంలో స్వదేశానికి బయలుదేరి వెళ్ళారు-

బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ్, ముఖ్యమంత్రి యశ్వంత్ పరిభృతులు బొంబాయి కలెక్టరు విమాన ఆశ్రయంలో ఆయనకు ఘనమైన వీడ్కోలు ఇచ్చారు.

అంతకుముందు ఆయన సైనిక వందనాన్ని స్వీకరించారు.

పోలీసు కాల్పులకు 5 గురి మృతి

కోయంబత్తూరు, జనవరి 27

ఇక్కడకు 60 మైళ్ళదూరంలో గల వాల్పారాయిగ్రామంలో ఒక పోలీసుఅధికారి దౌర్జన్యానికి నిరసనగా 10,000 మంది ప్లాంటేషన్ కార్మికులుతీసిన ఊరేగింపుపై కాల్పులుజరగగా 5 గురు దనిపోయారనీ, అనేకులు గాయపడినారనీ తెలుస్తున్నది.

ఈ పోలీసుకాల్పుల్ని రెవిన్యూ బోర్డు సభ్యుడొకరు దర్యాప్తుచేస్తారని మద్రాసు ప్రభుత్వం ప్రకటించినది.

క్రమశిక్షణయే విజయానికి కీలకం

యువతీ, యువకులకు నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జన 27

క్రమశిక్షణగల సైనికులుగా వర్తిస్తూ తమపైబడిన బాధ్యతను స్వీకరించవలసిందిగా దేశంలోని యువతీ, యువకులకు ప్రధాని నెహ్రూ నేడు విజ్ఞప్తి చేశారు.

రిపబ్లిక్‌దిన పరేడ్‌లో పాల్గొనడానికై దేశంలోని అన్నిప్రాంతాల నుండి ఢిల్లీ వచ్చిన 200 మంది లోక సహాయక సేన వాలంటీర్లు నేడు ప్రధాని ఇంటికి వచ్చారు. శ్రీ నెహ్రూ వారి నుద్దేశించి ప్రసంగిస్తూ జాతీయజీవనంలో క్రమశిక్షణ ప్రాధాన్యమును నొక్కి చెప్పారు. క్రమశిక్షణ అంటే నిర్ణీతవిధముగా పనులు చేయడమన్నమాట. పొలాలలో పని చేసినా, ఫ్యాక్టరీలలో పని చేసినా, విద్యాభ్యాసం చేస్తున్నా ఎవరికైనా బలమిచ్చి విజయానికి దోహదం చేసేది క్రమశిక్షణేనని ప్రధాని అన్నారు. అది కొరవడితే వారి శక్తి విచ్ఛిన్నమైపోతుంది.

మనం మన దేశంలో ఎన్నో పనులు చేయాలి. కాని భారతీయులు తగినంత క్రమశిక్షణలో లేరు. మన సైన్యం నుంచి క్రమశిక్షణలోఉండి, ప్రజలుకూడా అదేవిధంగాఉండాలి.

లోక సహాయకసేన వాలంటీర్లు కలసి పనిచేయగలిగి, క్రమశిక్షణలో వ్యవహరిస్తే, వారు ప్రజల లో ఐక్యత, సహకార భావాల్ని కలిగించగలరు.

పంచవర్ష ప్రణాళికలు, పరిశ్రమల ప్రాజెక్టులు, కమ్యూనిటీ ప్రాజెక్టులు మొత్తం దేశప్రజలనే మార్చివేయగలవని ప్రధాని అన్నారు- దేశ ప్రజల దైనందిన జీవితంలో మార్పును తెస్తున్న గొప్ప విప్లవమే యిది. కేవలం పైనుండి రుద్దడం వలన యీ మార్పు రాదు.

వ్యక్తి అభివృద్ధి, వ్యక్తి స్వేచ్ఛపై మనకు నమ్మకం ఉన్నదని ప్రధాని అన్నారు. ఇతరుల తలలు నరికి, మనకు నచ్చనివారిని నాశనం చేసే అవకాశం యిక్కడ లేదని ఆయన అన్నారు.

లోకసహాయక సేన వాలంటీర్లకు రిటైరయిన సైనికాధికారులు శిక్షణలో శిక్షణ యిస్తారు- ఇంతవరకు 92,000 మంది వాలంటీర్లకు శిక్షణ యిచ్చారు.

ప్రజాపార్టీ గుర్తింపు

ఎన్నికల కమిషనుచే

కొత్తఢిల్లీ, జనవరి 27

రాష్ట్ర పార్టీగా ఎన్నికల చిహ్నాన్ని రిజిస్టరుచేయుటకు ఎన్నికల కమిషన్ ప్రజాపార్టీని గుర్తించినది. ఉదయిస్తున్న సూర్యుని చిహ్నం గత ఎన్నికలలో ఈ పార్టీకి రిజిస్టరుచేయబడినది. ఇప్పుడు గూడా అదేచిహ్నం ఇవ్వబడగలదు.

ప్రజల్ని భయపెట్టి ఓట్లు సంపాదించాలని మళ్ళీ ప్రయత్నం

కాంగ్రెసు కార్యకర్తలపైదౌర్జన్యాలు, పలుచోట్ల వరికుప్పల దహనం

(స్వకీయ విలేఖరి)

వరంగల్, జనవరి 27

వచ్చే జనరల్ ఎన్నికలలో తాము ఎలాగూ గెలుపొందలేమని స్పష్టపడటంతో కమ్యూనిస్టులు ప్రజల్ని భయపెట్టి ఓట్లు సంపాదించే తమ పాత పద్ధతిని తిరిగి ప్రయోగిస్తున్నారు. కాంగ్రెసు కార్యకర్తలపై దౌర్జన్యాలు జరపడం, వారి ఆస్తులకు నష్టం కల్గించడం మున్నగు దుశ్చర్యలు దినదినం అధికమౌతున్నాయి.

వీరిశెట్టిగూడెంలో శ్రీ శెట్టి వెంకులు మరియు అతని కుమారుని గత 21 వ తేదీన కమ్యూనిస్టులు తీవ్రంగా కొట్టారు. వారిరువురూ కాంగ్రెసు కార్యకర్తలు. అందు కుమారునికి చెయ్యివిరిగింది- వారిరువురినీ ఖమ్మం ఆసుపత్రిలో చేర్చారు- పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు-

ఈదుల పూనుకల్లి మున్నగు గ్రామాలలో కమ్యూనిస్టులు కాంగ్రెసు కార్యకర్తల వరి కుప్పల్ని తగులబెట్టారు- చాలమంది కార్యకర్తలపై దౌర్జన్యం జరిపారు-

ఇకముందు ఇట్టి సంఘటనలు జరగకుండా చూడవలసిందిగా కాంగ్రెసు ఎన్నికల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది-

కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించండి

శ్రీ ఎం. ఎస్. రాజలింగం, కోదాటి నారాయణరావు గారలు నిన్న ఇనుగుర్తిలో రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేయబడిన బహిరంగసభలో ప్రసంగిస్తూ దౌర్జన్యవాదులైన కమ్యూనిస్టుల విధానాలను నమ్మక, త్రిజలంధరా కాంగ్రెసునే బలపరచాలని కోరారు. గత ఎన్నికలలో గెలుపొందిన కమ్యూనిస్టు సభ్యులు ప్రజలకు ఎట్టి ప్రయోజనాన్ని కల్గించలేదని వారు అన్నారు.

ఈ బహిరంగ సభకు శ్రీ వజ్జిరాజా శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. శ్రీ భండారు చంద్రమౌళీశ్వరరావు, తదితర గ్రామ ప్రముఖులు ప్రసంగిస్తూ కాంగ్రెసు అభ్యర్థుల్ని గెలిపించుటకు దీక్ష వహించవలసిందిగా త్రిజలకు విజ్ఞప్తి చేశారు.

గీత పనివారల సత్యాగ్రహం

వరంగల్ కల్లుగీత కార్మికుల సత్యాగ్రహంలో యింతవరకూ అరెస్టయినవారి సంఖ్య 275కు పెరిగింది. ముడికొండలో 10 మంది సత్యాగ్రహం చేసి అరెస్టయినారు.

పారిశ్రామిక ట్రస్టుఫండ్ బోర్డు రద్దు

పరిశ్రమల శాఖకు నిర్వహణాధికారం: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఆర్డినెన్సు

హైదరాబాద్, జన 27

సుమారు 30 పారిశ్రామిక సంస్థల్ని కంట్రోలు చేస్తూ వచ్చిన పారిశ్రామిక ట్రస్టు ఫండ్ బోర్డును రద్దు చేస్తూ గవర్నర్ నిన్న ఒక ఆర్డినెన్సును జారీచేశారు.

పారిశ్రామిక ట్రస్టుఫండ్ నిర్వహణ బాధ్యత యిక రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలశాఖకు సంక్రమిస్తుంది.

1929లో నిజాం ఒక ఫర్మానా ద్వారా ఈ ట్రస్టుఫండ్ బోర్డును ఏర్పాటు చేశాడు. ప్రస్తుతం అందు ప్రభుత్వ పెట్టుబడి రు. 5 కోట్లకు మించిఉంది. దీనితో రెండు మూడు కోట్ల వరకు ప్రజల పెట్టుబడిఉంది. దానిక్రింద పని చేస్తున్న కొన్ని పరిశ్రమల స్థితి సంతృప్తికరంగా నలేందున ప్రభుత్వం దర్యాప్తు చేసి ఈ చర్యను గైకొన్నది.

గవర్నర్ నిన్న మరో ఆర్డినెన్సు ద్వారా ఆంధ్ర వేతనాల చెల్లింపు, అనర్హతల తొలగింపు చట్టం, 1956కు సవరణ చేశారు.

అణుప్రయోగాలు

సోవియట్, అమెరికాలచే

వాషింగ్టన్, జనవరి 27

సోవియట్ యూనియన్ మళ్ళీ ఒక అణుబాంబు ప్రయోగాన్ని జరిపినట్లు అమెరికా జాతీయ అణుశక్తి కమీషన్ ప్రకటించినది.

అమెరికా కొన్ని అణుప్రయోగాల్ని జరుపుతుందని రక్షణశాఖ నేడు ప్రకటించినది. నిరాయుధీకరణ ఒప్పందం విషయమై అంతర్జాతీయ ఒప్పందం జరిగేవరకూ ఈ ప్రయోగాలు జరుగుతూ ఉండగలవని ఒక ప్రకటన తెలుపుతున్నది.

నలతెలియచేస్తున్నాను. భారతదేశం అంతర్జాతీయంగా తాను పూర్తి చేయవలసిన విధుల తృణీకరించి అనమంజసమైన సాకుల జూపినను అది నిస్పృహచెందక తప్పడంలేదు. భద్రతా మండలి ప్లెబిసైట్‌ను కాశ్మీర్‌లో జరుపాలని అందుకు పూనుకొనక కాశ్మీర్‌ను భారతదేశంలో విలీనం చేయడం కూడదని ఆదేశించినది. భారతదేశం తీర్మానాన్ని నిరాకరించి ప్రపంచరాజ్యాలమందు దాని నిజస్థితి బయటపడి అది ప్రపంచశాంతిని వ్యతిరేకించే శక్తుల అండ చేరినటుల కాగలదు" అని సుహ్రావర్దీ అభిప్రాయపడినారు.

ఇండియా-పాకిస్థాన్‌లమధ్య విద్వేషభావం ఉద్రేకతలు లేకుండా కాశ్మీర్ సమస్య శాశ్వత పరిష్కారానికి నిష్పక్షపాతము నిజాయితీతో మెలుకొన్న ప్లెబిసైట్ అనువరణీయము. అందుకు సమితి తన మార్గాన్ని చూపి బలహీనమైన రాజ్యానికి బలమైన రాజ్యంనుండి న్యాయాన్ని జరిపించగలదని పాకిస్థాన్ సమితి పట్ల విశ్వాసంతో చూస్తున్నది అని ఈతను అన్నాడు.

రిపబ్లిక్ దినోత్సవం నాడు కాల్పులు

ముగ్గురి మరణం

కోయంబత్తూరు, జనవరి 27

ఇక్కడికి 60 మైళ్ళ దూరంలో గల వాల్పారైలోని దిక్కులను ప్రజా సమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు జరిపిన కాల్పులవల్ల ముగ్గురు కమ్యూనిస్టు కార్యకర్తలుఅస్వస్థులుండే మరణించారు.

రిపబ్లిక్‌దినోత్సవంనాడు ఇక్కడ ప్రాణనష్టంజరిగినది.

ఆగాఖాన్ ప్లాటినం జూబ్లీ

ఫిబ్రవరి 2 వ వారంలో

హైదరాబాదు, జనవరి 27

ఫిబ్రవరి 2 వ వారంలో ఆగాఖాన్ ప్లాటినమ్ జూబ్లీ భారతదేశములో జరుపబడుతుంది. ఆగాఖాన్ పెద్దకుమారుడు ప్రిన్స్ అలీఖాన్ భారతదేశానికి మొదటివారంలో వస్తున్నాడు. వీరు హైదరాబాదు మద్రాస్, నాగపూర్ తదితరస్థలాలకు రాగలరు-

వ్యవసాయ రంగంలో రక్తస్వేదాత్మకమైన కృషి

వైవిధ్య, ఆర్థిక విధానంలో పురోభివృద్ధి

భారతదేశం ఒక పంచవర్షప్రణాళికను ముగించింది- మరొకటి ప్రారంభించింది. కాని ఈ దేశపు ఆర్థికపురోభివృద్ధికి వ్యవసాయం యింకా జీవగట్టు.

"మన వ్యవసాయ రంగంలో ఉత్పత్తి ఎక్కువచేయడానికి చెమట రక్తం ఒడిస్తేకాని కృతకృత్యులముకాలేము- ఇది జరుగకపోతే ప్రణాళికను మనము నిర్వహించటమన్నది జరిగేపనికాదు. ఇది విస్మరించరాని విషయము- వ్యవసాయోత్పత్తి ఎక్కువచేసి ప్రణాళికను నిర్వహించడమో లేకపోకొనడమోతప్ప మార్గాంతరంలేదు." అని ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఉద్ఘాటించారు.

మొదటి పంచవర్ష ప్రణాళికవల్ల జాతీయ ఆర్థికవ్యవస్థకి గట్టిపునాది ఏర్పడింది. యుద్ధము, దేశవిభజన, వరదలవంటిప్రకృతి వైపరీత్యాలు ఎన్నోవరనగా దేశాన్ని ఆర్థికంగా తారుమారుచేసినా, మొదటిప్రణాళికవల్ల ఆర్థికవ్యవస్థకు చక్కనిపునాది వేయడంజరిగింది. అంతేకాదు, రెండవ పంచవర్షప్రణాళికలో మరింత భావనాయుతమైనఅభివృద్ధి కార్యక్రమానికి ఈమొదటి పంచవర్షప్రణాళికలో శంకుస్థాపనజరిగింది- 1947-48 1951-52 సంవత్సరాలమధ్యకాలంలో ఆహారధాన్యాలఉత్పత్తి సాలీనా 51.80- మిలియను టన్నులుకాగా 1952-53, 1955-56 సంవత్సరాల మధ్యకాలంలో 64.8 మిలియను టన్నులు పెరిగింది. రెండోపంచవర్ష ప్రణాళికలో ఆదిలోఅనుకున్న లక్ష్యాలకన్న వ్యవసాయరంగంలో లక్ష్యాలు కిందటేడు చివరిమాసాలలో ఇంకా ఎక్కువచేశారన్న ఒక్క విషయం చాలు—వ్యవసాయరంగంలోకృషివిమాత్రమున్నూ కంటు పరచబోవడములేదని చెప్పేందుకు.

రెండవ పంచవర్ష ప్రణాళికా విషయంలో మొదట అనుకున్న లక్ష్యాలు చివరికి మార్చిన హెచ్చు లక్ష్యాలు ఈ దిగువ పట్టికలో ఉన్నవి:-

వస్తువు		ప్రణాళిక ప్రకారం 1955-66లో ఉత్పత్తి అంచనా	తాత్కాలిక లక్ష్యాలు ప్రణాళిక ప్రకారం	మార్చిన హెచ్చు లక్ష్యాలు	ఉత్పత్తి సూచి ప్రణాళికా ప్రకారం	హెచ్చింపు మార్పు ప్రకారం
ఆహార ధాన్యాలు	మిలియను టన్నులు	55.0	75.0	80.5	16	24
నూనెగింజలు	,,	5.5	7.0	7.6	27	38
చెరకు బెల్లం	,,	5.8	7.1	7.8	22	35
పత్తి	మిలియను బేళ్ళు	4.2	5.5	6.5	31	55
జనుము	,,	4.0	5.0	5.5	25	38
కొబ్బరి నూనె	లక్షలలో టన్నులు	1.3	2.1	2.1	63	62
పోకలు	లక్షలలో మణుగులు	22	27	27	23	23
లక్క	,,	112	16	16	33	33
నల్లమిరియాలు	వేలలో టన్నులు	26	32	36	23	37
జీడిగింజలు	,,	60	80	106	33	77
తేయాకు	మిలియనుల పౌనులు	644	700	700	13	18
అన్ని వస్తువులూ					17	27

మొదటి పంచవర్షప్రణాళిక చివరి సంవత్సరంలో ఉత్పత్తిమీద రెండో పంచవర్షప్రణాళికలో మొదటిలక్ష్యాల ప్రకారం నూరింట 17 వంతులు ఎక్కువసాధించాలని సంకల్పించారు. కాని, యీకొత్తలక్ష్యాలవల్ల నూరింట 27 వంతులు ఎక్కువగా సాధించాలని నిర్ణయించారు- భవిజరిగితే, ఆహార ధాన్యాలరీత్యాచూస్తే, 15.5 మిలియనుటన్నులు ఎక్కువఉత్పత్తి చేసినట్లుఅవుతుంది- మరొకరీతిగా చెప్పాలంటే మొదటిఅంచనాలమీదమరొక 5.5 మిలియనుటన్నులు ఎక్కువ ఉత్పత్తిచేసినట్లవుతుంది.

రెండోపంచవర్షప్రణాళికలో వ్యవసాయానికిగాను కేటాయించిన మొత్తాలద్వారా యీలక్ష్యాలుసాధించాలంటే, దేశంలో యావత్తుప్రజానీకమున్నూ నడుముకట్టివనిచేయాలి ప్రణాళికపథకాలు నాస్తవంగా ఆచరణలో పెట్టేసమయంలో కొన్ని చిల్లరమార్పులు చేయవలసిన అవసరం ఏర్పడవచ్చు.

ఇతోధికకృషికి మేలైనపద్ధతులు

ఈభూమాతనుంచిబంగారం పండించటంఎట్లా? ప్రణాళికలో అనుకున్న ప్రకారం వ్యవసాయరంగపు లక్ష్యాలు సాధించటంఎట్లా? ఇతోధిక కృషిద్వారానే, మొదటి ప్రణాళికలోవలేనే ఇదిచాలవరకూ సాధించాలి. అయితే ఒక భేదం ఉంది. మొదటి ప్రణాళికలో ముఖ్యంగా గింజరాలుబడికే ఎక్కువ ప్రాముఖ్యముయిచ్చారు. రెండవ దానిలో అలాకాదు. వ్యవసాయ ఆర్థికవ్యవస్థలో ఎంతో వైవిధ్యం ద్వారా పురోభివృద్ధిసాధించాలని సంకల్పం. కేవలమూ, పంటలు ఎక్కువచేయడము మాత్రముకాక పశుసంపద, గ్రామీణాభివృద్ధి మొదలైనవి కూడ మెరుగుపరచాలని ఉద్దేశం.

ఇతోధికకృషికి మేలైనపద్ధతులలో ముఖ్యమైనవి ఒకటి. ఇదివరకటికన్నా సేద్యపు నీటిసౌకర్యాలు ఎక్కువచేయడం, ఇరిగేషనుద్వారా సేద్యముజరిగే భూవైశాల్యం 21 మిలియను ఎకరాలు పెరుగుతుందని అంచనా. పెద్ద, మధ్యరకపు ఇరిగేషను ప్రాజెక్టులద్వారా 12 మిలియను ఎకరాలూ, తక్కినవి చిన్నతరహా ఇరిగేషనుస్కీములద్వారానూ పశువు ఎరువులూ, మందుఎరువులూ కూడా ఎక్కువగావాడడం మరొకటి. నత్రజనిఎరువులు వాడకం ఆరు లక్షల టన్నులనుంచి పదేనిమిదిలక్షల టన్నులవరకూపెంచదలచుకున్నారు. పచ్చిఎరువు, పిచ్చిమాగుఎరువు వాడకం కూడ ప్రత్యేకంగా ప్రోత్సహిస్తారు. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ వారు తలపెట్టిన మూడుపథకాల ప్రకారం, ఆయాగ్రామాలలో స్థానికంగా ఎరువులతయారీ సాగుతుంది- గ్రామపంచాయితీలు పరిపాలన సాగించే ప్రాంతాలలో బహిర్దేశపు ఎరువులతో ఇపానువరిసాగు సాగించాలని ఆలోచన. ఇందువల్లఅదనంగా 50 లక్షల టన్నులవస్తు పండుతవి. అంటే, 1.33 మిలియను టన్నుల నియ్యం రైతులు గట్టిగాకృషిచేస్తే యింకా ఎక్కువే పండించవచ్చు.

సేద్యపుప్రాంతము ఇంకా ఎక్కువచేయుట

కన్నెనేలని ఇంకా ఎక్కువగా నాగటికిందకి తేవడానికీ. భూసారం హరించకుండా ఆపడానికీ, చాలా పెద్దపథకాలుఉన్నవి. 1.5 మిలియనుఎకరాల కొత్తనేల సాగుకిందకి తెస్తారు. ఇరవైలక్షల ఎకరాలలో భూమిని యింకా బాగుచేస్తారు. పంట మొక్కలరక్షణకు కృషి యితోధికంచేస్తారు. 30 లక్షల ఎకరాలకి నేలకు తగినట్టుగా ప్రస్తుతంభూసారం హరించిపోవడంవల్ల, దైతు కుకాకుండాపోతుంది. ఇందులోచాలా మేర సేద్యయోగ్యం చేయబోతున్నారు.

వైవిధ్య స్వరూపం

రెండవ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయాభివృద్ధి వైవిధ్యంగా వుంటుందని చెప్పనే చెప్పాము.

మొదటి ప్రణాళికా కాలంలో ఆరంభించిన కీలక గ్రామ స్థాపనా పథకం యీ రెండో ప్రణాళికా కాలంలో యింకా పెద్ద ఎత్తున అమలు జరుపుతారు. నవ్యశాస్త్రీయ పద్ధతులలో మేలు పశువుల్ని వృద్ధి చేయడం, పశువ్యాధుల్ని అదుపులో వుంచడం, పశుపాలనము చక్కని ఆధునిక పద్ధతులలో నిర్వహించడం, మొదలైనవన్నీ యీ కీలక గ్రామాలలో ప్రజానీకాని నేర్పడం జరుగుతుంది. భారతదేశపు పశుధనం కొండంతగావున్నా, ప్రజలకు వాటి నుంచి అందుతున్న పాలు కేవలమూ ఉండంత. ఈ కొత్త పథకం ప్రకారం పది పన్నెండు సంవత్సరాలలో కొన్ని ప్రాంతాలలో పాల ఉత్పత్తి నూటికి 30, 40 వంతులు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కాతేనైపట్టణప్రాంతాల్లోనహకారపాలనం ఘాయి, పౌడి కేంద్రాలు, పశువుల పేటలు ఏర్పరచడంద్వారా త్వరలోనే పట్టణాలకి కావలసిన పాల సప్లయి ఎక్కువ చేస్తారు. మంచి పాడివున్న ప్రాంతాలలో గ్రామ సీమల్లో పాల పౌడి మీగడ తయారు చేయిస్తారు. పంచవర్ష ప్రణాళికా కాలంలో పట్టణాలకిగాను, 36 పాల సప్లయి స్కీములు సహకార పద్ధతులలో మీగడ తయారుచేసే 12 కేంద్రాలు, పాల పౌడి తయారుచేసే 7 కేంద్రాలు ఏర్పడుతవి.

కోళ్ళ పెంపకం కూడ అశ్రద్ధ చేయడంలేదు. నాలుగు మండలాల్లో నాలుగు ప్రాంతీయ కేంద్రాలు మూడు వందల వరకూ చిల్లర కేంద్రాలు ఏర్పరుస్తారు.

మత్స్య పరిశ్రమ యీ వైవిధ్య విధానంలో మరొక ముఖ్యభాగం. నుంచి నీటి చేపలు, ఉప్పు చేపలు ఎక్కువగా ఉత్పత్తి చేయడానికి అసలు మొదటి పంచవర్ష ప్రణాళికలోనే పథకాలుఉన్నవి. అవిఇప్పుడు ఇంకా చురుకుగా అమలు జరుపుతారు. సముద్రపుబెస్త రేవులలోనూ, లోకట్టున బెస్త రేవులలోనూకూడా యీ కృషి సాగుతుంది. చేపల పంపకానికి పిల్ల చేపలను సప్లయి చేయడం లగాయతు, చేపల అమ్మకం వాడకంవరకూ అన్ని విషయాల్లోనూ ఈపథకం కృషి సాగిస్తుంది. ఈ రెండో పంచవర్ష ప్రణాళికా కాలంలో ఇప్పటికన్న మూడోవంతు ఎక్కువగా చేపల ఉత్పత్తి పెరుగుతుందనుకొంటున్నారు.

వ్యవసాయ వ్యవస్థలో మార్పులు

కేవలమూ వ్యవసాయ పద్ధతులలో అభివృద్ధి తీసుకురావడమేకాక రెండో పంచవర్ష ప్రణాళికలో మరొక విశేషమున్నది. ఇప్పటికన్న ఎక్కువ సమర్థతతో భూవసతిని ఉపయోగించడం, భూమిమీద ఆధారపడి వున్నవారికి ఇప్పటికన్నా సాంఘికంగా ఎక్కువ న్యాయము జరిగేటట్లు చూడడం, ప్రణాళికలో ఒక లక్ష్యం.

భూవసతి విషయంలో గరిష్ఠ ప్రమాణాల నిర్ణయం, ముక్కచెక్కలుగా ఉన్న చిల్లర రకపు భూములన్నీ కలిపి పెద్ద ఎత్తున వ్యవసాయానికి అనువయేట్టు చేయడం, సహకార వ్యవసాయ పద్ధతుల్ని ప్రోత్సహించడం మొదలైన విషయాలపట్ల ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొంటారు. అయితే సమర్థతతో దేశం మొత్తం మీద వ్యవసాయం నిర్వహించాలన్న ఉద్దేశ్యం జ్ఞప్తిలో ఉంచుకొని మాత్రమే రాబడి, సంపద విషయాలలో వున్న హెచ్చుతగ్గులు తగ్గించడానికిన్నీ, సాంఘిక న్యాయం చేకూర్చడానికిన్ని ప్రయత్నాలు జరుగుతవి.

గ్రామీణ ఆర్థికవ్యవస్థని నన్నాహపరచడంలో సహకారోద్యమానికి ఎంతో ప్రాముఖ్యను ఉంది. ఈ మధ్య గ్రామీణ పరపతి సర్వే సంఘం వారు సమర్పించిన నివేదిక ప్రకారం సహకారోద్యమాన్ని దేశంలో పునర్నిర్మించబోతున్నారు. పరపతి సౌకర్యాలు, మార్కెటింగు, గోదాముల ఏర్పాటు మొదలైన అనేకమైన విషయాలకు సహకారోద్యమము ఉపకరించేటట్లుఒకసనుగ్రమైనపథకాన్ని తయారు. చేశారు, ఋణాలు యివ్వడం విషయంలో తక్కువ కాలపు ఋణాలు మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో 30 కోట్లరూపాయల వరకూ వుండాలని లక్ష్యం కాగా, ఈ రెండో ప్రణాళికా కాలంలో 150 కోట్లరూపాయలవరకు యిస్తారు. మధ్యకాలపు ఋణాలు మొదటి ప్రణాళికలో పదకోట్ల రూపాయలవరకూ, యివ్వాలనుకున్నారు. ఇప్పుడు 50 కోట్లరూపాయలవరకు యిస్తారు. గడువు ఎక్కువ ఋణాలు మొదటి ప్రణాళికలో 25 కోట్లరూపాయలవరకూ యివ్వాలనుకోగా, ఇప్పుడు మూడు కోట్ల రూపాయలవరకూ యిస్తారు. ఇటీవల, కేంద్రానికీ రాష్ట్ర ప్రభుత్వాలకూ జరిగిన చర్చల ఫలితంగా అసలు తక్కువ కాలపు ఋణాలు ఎప్పుడు చెప్పిన మొత్తానికి కూడా ఇంకా ఎక్కువే యిచ్చే అవకాశం వుంది. జాతీయ సహకారాభివృద్ధి గిడ్డంగులబోర్డు అంటూ ఒకటి యివటిలో ఏర్పడింది. ఒక కేంద్ర గిడ్డంగులసంస్థ రాష్ట్రాలలో దీనికి 16 శాఖలూ స్థాపించబోతున్నారు. చెరి 20 లక్షల టన్నుల వ్యవసాయ దినుసులు, నిలవ చేయడానికి అనువుగా వుండే గిడ్డంగులు దేశంలో అక్కడక్కడ ఏర్పరుస్తారు. వ్యవసాయదార్లు తమకు సరిపోను అమ్మగల వ్యవసాయ వస్తువులలో చాలభాగం వీటిల్లో నిలవ చేసుకోవచ్చు. అంతేగాదు, గిడ్డంగి రసీదులమీద వ్యవసాయదార్లకు తక్కువ కాలపు ఋణాలు కూడ లభిస్తవి.

రెండో పంచవర్ష ప్రణాళికలో మరో ముఖ్య విశేషము కమ్యూనిటీ డెవలప్ మెంటు. జాతీయ విస్తరణ పథకాలకు యిస్తున్న ప్రాధాన్యం మేలురకపు వ్యవసాయ పద్ధతులు పజానీకానికి తెలియజెప్పే విషయములో వీటిని చాలగా ఉపయోగించాలని నిర్ణయించారు. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖతో బహుసన్నిహితంగా సహకరించి కార్యనిర్వహణ జరిపించేందుకు కేంద్ర ప్రభుత్వంతో కమ్యూనిటీ ప్రాజెక్టుల మంత్రిత్వ అంటూ ఒకటి కొత్తగా ఏర్పడింది.

రైతుకు వ్యవసాయ పరిశోధనా ఫలితాలు తెలియ జెప్పుట

ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయాన్ని నిర్వహించగల కార్యకర్తలు, సక్రమమైన పద్ధతుల్లో వ్యవసాయ పరిశోధనా, ఆ పరిశోధనా ఫలితాలు రైతులకు తెలియ జెప్పడమూ..... ఇది అంతా రెండో పంచవర్ష ప్రణాళిక తలపెట్టిన బృహత్తర కార్యక్రమాన్ని సాధించడానికి చాల ముఖ్యం.

1951లో ఇండియా ప్రభుత్వం ఉన్నత వ్యవసాయ విద్య బోధించేటందుకు భారత వ్యవసాయ విద్యా సమితిని ఏర్పరిచారు. భారతవ్యవసాయ పరిశోధనాసమితికిదోహదముగా పనిచేస్తున్న యీ సమితి వ్యవసాయానికి సంబంధించిన అన్ని ఉన్నత సమస్యలు చర్చించడానికిన్నీ, దేశంలో వున్న వివిధ వ్యవసాయ కళాశాలల బోధనా ప్రణాళికలూ, బోధనా ప్రమాణాలూ, ఒక సమాన స్థాయిలో ఉండడానికిన్నీ, ఉపయోగిస్తున్నాయి.

ఇంతేకాక, కొత్తగా వ్యవసాయ కళాశాలలూ, పశువైద్య కళాశాలలు స్థాపించడానికిన్నీ, ఇప్పుడున్న వాటిని వృద్ధిచేయడానికిన్నీ, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ద్రవ్య సహాయం చేస్తున్నారు రెండో పంచవర్ష ప్రణాళికా కాలంలో కావలసిన వ్యవసాయశాస్త్ర పట్టభద్రులు ఆరు నేల అయిదు వందల మంది కాగా ప్రస్తుతం ప్రభుత్వం విస్తృత పథకాన్ని అమలుజరిపే ఆలోచనచేయక ముందు దేశంలో తయారు కాగలిగిన వారి సంఖ్య 5,500 వరకు మాత్రమే ఉంది. ఇలానే రెండో పంచవర్ష ప్రణాళికా నిర్వహణకు 5 వేల మంది పశువైద్యులు కావలసి రాగా, 15 వందల మంది కన్నా ప్రస్తుత కళాశాలల్లో శిక్షణ యిచ్చే అవకాశం లేకపోయింది. అందుకే ప్రభుత్వం కొత్త కళాశాలల కోసం అదనంగా సొమ్ము కేటాయించడం జరిగింది. కేవలమూ, దివ్య సహాయము మాత్రమే కాక వ్యవసాయ, పశువైద్య కళాశాలలలో ఆధునికమైన పరిశోధనా గారాలూ, గ్రంథాలయాలూ, వ్యవసాయ ఫారములూ, ఏర్పరచడానికూడా ప్రభుత్వం శ్రద్ధ తీసుకొంటున్నారు. ఈ సందర్భంలో మన దేశపు వ్యవసాయ పరిశోధనా సంస్థలతో అమెరికాలోఉన్న సుప్రసిద్ధమైన లాండ్‌గ్రాంటు పేరుగల కళాశాలల వారు సహకరించి పని చేస్తున్నారు. వారివల్ల మనయీకళాశాలలకు గ్రంథాలూ, ఆధునిక సాధనాలూ అమరడమేకాక శిక్షకులూ, విద్యార్థులూ కూడా రావడం జరుగుతోంది.

కాని కేవలమూ పట్టభద్ర దశలోనూ, ఆ పై దశలోనూ, వ్యవసాయ విద్యావిధానాన్ని బలపరచినంతమాత్రాన దేశంలో వ్యవసాయదారులకి విజ్ఞానం కలిగించడం జరగదు, ఇతర దేశాలలోనేమి, మన దేశంలోనేమి వ్యవసాయంలో పట్టభద్రులైన వారిలో బహు కొద్దిమంది మాత్రమే వ్యవసాయములోకి దిగుతారు. అందుచేత, కొంతకాలము ఆధునికమైన వ్యవసాయ శిక్షణ పొందిన తర్వాత వ్యవసాయముపల్లజీకసాగించేటటువంటి అనేకమంది యువకులు దేశంలోతయారయేటట్లు చూడాలి. ఇటువంటి వారు తమ విజ్ఞానాన్ని తమకుగాను వినియోగించడమేకాక, పాతకాలపు పద్ధతుల్లో మునిగి తేలుతున్న పొరుగువారికి కూడా యీ కొత్త పద్ధతులు నేర్పుతారు.

మొదటి ప్రణాళికా కాలంలో దేశం అంతటా కూడా వ్యవసాయ పాఠశాలలు ఏర్పరచాలని అవి పూనా దగ్గర బొంబాయి ప్రభుత్వం నిర్వహిస్తున్న మంజీ వ్యవసాయ పాఠశాల పద్ధతిలో నిర్వహించాలని ప్లానింగ్ కమిషన్ సిఫారసు చేశారు. ఈ పాఠశాలల్లో తర్ఫీదు పొందే వారికి, ఆచరణాపూర్వకశిక్షణయిస్తారు. రెండు సంవత్సరాలపాటు వ్యవసాయం, పశువుల పెంపకం, పాడి పరిశ్రమ, భూసారరక్షణ, ఉద్యానకృషి, సహకారము, వ్యవసాయ మార్కెటింగు, జాతీయ విస్తరణ కార్యక్రమానికి సంబంధించిన పద్ధతులూ, ప్రజారోగ్యం, గ్రామ పరిపాలనా, గ్రామ పరిశ్రమల నిర్వహణ, ఇత్యాది విషయాలు వీరు నేర్చుకుంటారు. ప్రతి స్కూలుకి ఒక అగ్రికల్చరల్ ఫారమూ, ఒక విత్తనాల ఫారమూ, ఒకకోళ్ళ ఫారమూ, ఒక పండ్ల నర్సరీ, ఒకపశువైద్యశాల ఉంటవి. శిక్షకుల ఆజమాయిషీలో విద్యార్థులే వీటిని నిర్వహిస్తూ ఉన్నారు.

ఇటీవల కొత్తఢిల్లీలో సమావేశమైన కేంద్ర రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రులు, యీ మంజీ పాఠశాల వంటి పాఠశాలలు ఏర్పరచాలని నిశ్చయించారు.

లాకమిషన్

నేడే హైదరాబాద్‌కు రాక

హైదరాబాద్, జన 27

కేంద్ర ప్రభుత్వంచే నియమింపబడిన లాకమిషన్ హైదరాబాద్‌కు ఈ నెల 28వ వస్తున్నది. ఈ కమిషన్ ఫిబ్రవరి మొదటి తేదీ వరకు హైదరాబాద్‌లో ఉంటుంది. ఈ రోజుల్లో కమిషన్ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మెన్, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, అడిషనల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఉస్మానియా లా కాలేజి ప్రిన్సిపాల్, సిటీసివిల్‌కోర్టుఛీఫ్‌జడ్జి, సెషన్స్ జడ్జీలు, సీనియర్ అడ్వొకేట్ల ఇంటర్వ్యూ చేయగలదు సెంట్రల్ సెక్రటేరియట్‌లోని కమిటీ గదిలో రోజూ ఉదయం 10 30 నుండి సాయంత్రం 5 గంటల వరకు ముఖ్యాంశాలకు కట్టుబడి విశ్రాంతి మినహా సమావేశం కాగలదు.

ధర్మచక్రము

ఎం. సుజాతారెడ్డి

సకల శాంతికి సువర్ణ సోపానాలు వేసెదనంచు
ప్రగతికి దీపావళి పెట్టెదనంచు
దిఙ్మండలములో శాంతి దివిటీల వెలిగించెదనంచు
శాంతి కంఠముతో కచ్ఛపి సప్తస్వరము పలికించెదనంచు
మానవాళి నైక్యమొనర్చి సమష్టి శాంతిని తెచ్చెదనంచు
శాంతి స్వర్గము నతిసమీప మొనర్చెదనంచు
అంబరవీథిలో పున్నమిరాకా చంద్రునితో
అర్రులుచాచుచు పోటి కెగురుచున్నది
బుద్ధుని అహింసాబోధనల సూచికగా నేమో,
అశోకుని బౌద్ధానికి శాశ్వత చిహ్నముగానేమో,
కలిలో కల్కి 'కరం' ప్రేమపాత్రిని గానేమో
నని గర్వము చేతనేమో ఎగిరిపడుచున్నది
త్రిపర్ణ పతాక నాభి బుద్ధ 'ధర్మచక్రము'.

"స్వరాజ్య భానూదయము"

పోతేదార్ శ్రీరంగపురం కేశవాచార్య

భారతఖండ మందిపుడు భానుఁడు ప్రాయము
నందు బాలుఁడై
భారత రాజ్యతంత్ర పరిపాలకుఁడై జగ
మెల్లఁ గీర్తి గం
భీరకృతిన్ గడించెనిఁక భారతభావి
స్వతంత్రరాజ్య మొ
స్పారఁగ సాఁగగావలె నటంచుఁద
లంపుమ భారతీయుఁడా!

కుల మత జాతిభేదములు కొల్లఁగనుండెడి
దేశమందు; బె
బ్బులులుఁ గిశోరజాతి గజపుంగ భుజంగ
ము లుండుఁ గానలన్
గలుగవు శాంతిభద్రతలు; కాని స్వతంత్ర
స్వరాజ్యమైన యీ
కలకలలాడు ఖండమునఁ గాననగున్
సుఖసౌఖ్య సఖ్యములే.

బుద్ధదేవుఁడు పుట్టిన భూమిమీఁద
రాముఁడేలిన రామసామ్రాజ్యమందుఁ
జేయుచున్నారు నేఁడు జేజేలతోడ
సర్వస్వాతంత్ర్య స్వారాజ్య పర్వదినము.

పంచశీలయె నేఁటి ప్రపంచమందు
విశ్వశాంతినిఁ బ్రకటించు వెలుఁగురేఖ
సర్వస్వాతంత్ర్య రాజ్యమే సర్వజనుల
కిచ్చు సౌభాగ్య కాంతి యథేచ్ఛలీల.

విశ్వశాంతిని స్థాపింప విజయభేరి
యుగయుగమ్మున మ్రోగునో హెూయనంగ
రాజ్యతంత్ర స్వతంత్ర స్వారాజ్యచిహ్న
మెగురుచుండును రూఢిగా నీ జగాన.

నవభారతి

"రోహిణి"

మనసారప్రేమించి భక్తిమీరగనీవు
కాపాడుమమ్మనంటు చేరికోరగరారా
నేడెసుదినము స్వాతంత్ర్యపుదినము
భారతాంబను కొల్వత్వరగరమ్మర తమ్ముడా
మందగించికమనము ముందడుగు వేయంగ
భ్రాతలందరు కూడి శపథములచేసి
దేశతీరులుదిద్ద నడుములనుకట్ట
జాగుసేయకనీవు వేగరమ్మరతమ్ముడా
నాడునాడును నేడు నవ్యమునిర్మింప
దేశమంతట నేడు సరిజేసిరెల్లలను
వీనాటకా నాటకలకలలాడంగ
కార్యదీక్షనుబూని కదలిరమ్మరతమ్ముడా
పల్లెపల్లెలయందు వాడవాడలయందు
పట్టణాలలోనేల! భారతాంబతనను
కూడుగుడ్డలకెపుడు కొరతయేలేకుండ
ఆటలపాటలలో చదువులతీరులలో
భారతీయుండెవడు సోమరికాకుండ
ప్రణాళికలుకూర్చ పనులుచాలగనేమి
చిరునవ్వులేదిందు భారతాంబను చూచి
తామగన్నకలలన్ని తథ మాయెనుయంటు
పూజ్యభావును జేరి అమరసుతులందరును
భారతీయులనరసి భారతాంబకు మ్రొక్క
కలతనిదురేలనురా! కదలిరమ్మరవేగ
భారతాంబనుగొల్వ వేగరమ్మోయితమ్ముడా॥

30వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ

ఫిబ్రవరి 2, 3, 4 తేదీలలో ఖమ్మంలో

విజయవాడ, జనవరి 27

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పూడూరి నాగభూషణంగారిట్లు ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ 30వ సమావేశము మొదటిసారిగా ఖమ్మంమెట్టులో జరుపుటకు కార్యక్రమము నిర్ణయమయినది. 1956 జూలై 2, 3, 4 తేదీలలో జరుగవలసిన ఈ మహాసభ కారణాంతరములచే వాయిదాపడినది. 1957 ఫిబ్రవరి 2, 3, 4 తేదీలలో దీనిని జరుపుటకు నిశ్చయం జరిగినది. మద్రాసు నుండి ఆంధ్రరాష్ట్రానికి, హైదరాబాదునుండి తెలంగాణా జిల్లాలకి విడివిడిగా వంశపారంపర్య గ్రంథాలయ శాసనములేర్పడు వరకు మన్నేళ్ళ మునుపొందిఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ శాసనము రూపొంద వలసియున్నది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వము తలపెట్టిన గ్రంథాలయ వయోజనవిద్య కార్యక్రమములు కూడ మన రాష్ట్రములో అమలుజరుపుటకు సన్నాహములు సాగుచున్నవి-

ఇట్టి సందర్భములో జరుగనున్న పై మహాసభ ప్రత్యేకముగ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ శాసనము యొక్క రూపురేఖలను నిర్దుష్టకరమైన సూచనలను చేయుటకు, ప్లానింగు శాఖాధికారుల ముఖతః ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని గ్రంథాలయ-వయోజనవిద్య కార్యక్రమ వివరములను గ్రంథాలయ క్షేత్రములో కృషియందు కార్యకర్తలకు పరిచయము చేసి తదనుగుణంగా వారు తమ కార్యకలాపాలను సాగించి ప్రయోజనమును కలుగజేయునట్లు చేయుటకు పూనుకొనుచున్నది.

ఈ మహాసభకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్నిరకముల గ్రంథాలయాలు వయోజన విద్యా సంస్థలతో పాటు గ్రంథాలయాభిమానులగు వ్యక్తులు, ఇతర సంస్థలు కూడ విశేష సంఖ్యలో విచ్చేయుదురని ఆశించి, ఈ కార్యక్రమాలు [illegible] ఆంధ్రప్రదేశ్ ఏర్పడకపూర్వము ఆంధ్రప్రభుత్వమువారు స్థానిక సంస్థలగు గ్రామపంచాయితీలు, మునిసిపాలిటీలు, జిల్లాబోర్డులు, సహకార సంఘాలూ, గ్రంథాలయ మహాసభకు ఎతిమిదుం పంపుటకు అనుమతిస్తూ లైబ్రరీ సెస్ వసూలీపరచిన, జిల్లాలలోని కేంద్రగ్రంథాలయాలు కొంతవాటాలను దీనికి పారితోషికముగా కేటాయిస్తూ ఉత్తరువులు జారీచేసినారు. ఈ యత్నములను తెలంగాణా జిల్లాలకు కూడా వర్తింపజేయునట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిని మేము కోరియున్నాము. మా యీ కోరికను మన్నించుటకు అభ్యంతరములేదీయుండవను కొంటున్నాము. కనుక ఈ అవకాశమును ఆంధ్రప్రదేశ్‌లోని సహకార సంఘాలూ, స్థానిక సంస్థలూ, ముఖ్యముగా గ్రామపంచాయితీలు వినియోగపరచుకొని అన్ని జిల్లాలనుండి మహాసభకు తమ ప్రతినిధులను విరివిగా పంపి ఆంధ్రదేశంలోని విజ్ఞాన ప్రచారానికి చక్కని చేయూతను త్రోసాడింతురని నమ్ముచున్నాము."

గ్రంథాలయ ప్రదర్శనం

ఈ సందర్భములో యేర్పాటు కానున్న గ్రంథాలయ ప్రదర్శనములో తెలుగులోని గ్రంథాలయ సాహిత్యము, గాంధీ సాహిత్యము, వ్యవసాయ, ఆరోగ్య గ్రంథములు, పిల్లల పుస్తకాలు క్రొత్తగా రచింపబడిన పెద్దల పుస్తకాలు ప్రధానముగ ప్రదర్శించుటకు సంకల్పించుకొన్నాము. ప్రస్తుత ముద్రణలోనున్న తెలుగు పత్రికలుకూడ యీ ప్రదర్శనములో నుంచబడును. కనుక ఆయా గ్రంథాలయాధ్యక్షులు, పత్రికాధిపతులు ప్రదర్శనకర్తలు తమకు ప్రదర్శనలను ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించిన జనవరి నెలాఖరు నాటికి దేనబ్లు శ్రీ వెగ్గలి లక్ష్మయ్య లింగం, సభ్య, ఆహ్వాన ప్రధాన కార్యదర్శి, 31వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ, ఖమ్మంమెట్టు, చిరునామాకు పంపగోరెదము ప్రదర్శనకు పంపు గ్రంథములలో అత్యుత్తమైనవాటికి 2, 3 బహుమతులు ఇచ్చు నంకల్పము ఆహ్వాన సంఘము వారికున్నది. రైల్వే టారిఫులు కంపెనీవారు ఖమ్మంమెట్టు స్టేషనుకు టారిఫులు బుక్కింగ్ చేసిన టారిఫులు రద్దు చేసినట్లయితే ద్వారా పైన చిరునామా కందజేయవలెను.

వేలం పాట.

మహబూబ్ కాటేజి

29-1-1957 వ తేదీ (మంగళవారము) ఉ॥ 10-0 గం॥

పరిపాలనతవహించిన నైజామ్ ప్రైవేట్ ఆస్తికి చెంది, హైదరాబాద్ పల్లా పర్వత ప్రశాంతమైన విశాఖాబాద్ వద్ద రెండు అంతస్తుల బంగ్లా.

పేలకొలది చెట్లు, పెద్ద బావితో కూడిన 100 ఎకరముల స్థలము ఖరీదు కొరకు వేసుకొనక, ఎక్కువ పాట దారునకు స్థలము వద్దనే అమ్మబడును.

జె. మూసా అండ్ సన్స్

గవర్నమెంట్ మరియు పబ్లిక్ ఆక్షనీర్స్,
దివాన్‌దేవిడి, హైద్రాబాద్.
ఫోన్ నెం. 5111.

జనవరి 28 నుండి 31 వ తేదీవరకు సా॥ 2-30 గం.

తగ్గింపుధరలపై ప్రత్యేక మ్యాటినీలు.

మోడరన్ థియేటర్స్

"సర్వాధికారి" (తెలుగు)

తా:- బి. నాగయ్య, అంజలిదేవి, జానకి, రామచంద్రన్.

అశోక్ హైద్రాబాద్

(Trupix)

4 రోజులు మాత్రమే

లలితా వారి

చరణదాసి

అంజలీదేవి, సావిత్రి, నాగేశ్వరరావు, ఎన్.టి. రామారావు,

మినర్వా సికింద్రాబాద్.

Trupix ఫ్రియా విడుదల

9 వ మహత్తర వారము.

కృష్ణా పిక్చర్స్

"మోసము-వీరుడు"

రీగల్ హైద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6-0, 9-30 గం॥

(TRUPIX) ఫ్రియా విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

మోహన్ సేగల్ వారి

"వ్యాధి లక్ష్మి"

తా। వైజయంతిమాల, కిషోర్ కుమార్, నాజిర్ హుస్సేన్

లిబర్టి హైద్రాబాద్.

శ్రీ సినీశాస్త్రి రిలీజ్. (Trupix)

4 వ సంయుక్త వారము.

రూప్‌కమల్ చిత్రావారి

"బేగుమ్"

తారాగణం:- కిశోర్ కుమార్, షకీల్, ముబారక్.

సంగీతం: శంకర్ జైకిషన్.

రాయల్ & చిత్రా

హైద్రాబాద్. సికింద్రాబాద్.

(Trupix) శ్రీ సినీశాస్త్రి రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

నేషనల్ పిక్చర్స్ సమర్పించు

"పరాశక్తి" [తెలుగు]

తారలు: శివాజీగణేశన్, జూ. శ్రీరంజని, రాజసులోచన, పాపినీరు, లంకానత్యం మొ॥

దర్శకత్వం: కృష్ణన్ పంజు, సంగీతము: ఆర్. సుదర్శన్. స్టూడియోస్: ఎ. వి. యమ్.

ప్యారడైజ్ సికింద్రాబాద్. కమల్ హైద్రాబాద్.

మరియు చౌదరి వరంగల్. క్రిష్ణా నల్గొండ.

(Trupix) కర్నాటక్ ఫిల్మ్స్ విడుదల.

తమ అభ్యర్థులున్న స్థానాలన్నీ గెల్చుకున్నా, ప్రతిపక్షాలు అధికారంలోకి రాజాలవు

ఇక ఎన్నెన్నో విషయాలతో మ్యానిఫెస్టోలు ప్రకటించి మాత్రంలాభమేమిటి?

పరిపక్వమైన రాజకీయ పక్షం కాంగ్రెస్ ఒక్కటేనని స్పష్టపడుతూనే ఉన్నది

ప్రపంచంలోని ప్రజాస్వామిక దేశాలలో పెద్దదైన భారతదేశంలో ఫిబ్రవరి 25 నుండి మార్చి 11 వరకూ మళ్లీ పెద్ద ఎత్తున సాధారణ ఎన్నికలు జరుగనున్నవి. పార్లమెంటుకు 500 మందిని, వివిధ రాష్ట్ర శాసనసభలకు 3 వేల మందిని సుమారు 19 కోట్ల మంది ఓటర్లు ఎన్నుకోవలసి ఉంది. 1955 లోనే ఆంధ్రలో ఎన్నికలు జరిగినందున ఈసారి ఆంధ్ర ప్రదేశ్ శాసనసభకు ఒక్క తెలంగాణలోనే ఎన్నికలు జరుగుతాయి. లోకసభకు మాత్రం ఆంధ్ర ప్రదేశ్ అంతటా దేశమంతటితోపాటు ఎన్నికలు జరుగుతాయి.

ప్రజా స్వామ్య వ్యవస్థలో ఓటు విలువ ఎనలేనిది. దీనిని సద్వినియోగం చేసినప్పుడే ప్రజలు ప్రజాస్వామ్య వ్యవస్థ పరిపోషణకు దోహదం చేసిన వారవుతారు. ప్రజా స్వామ్యం నెలకొల్పబడి కొద్ది సంవత్సరాలు మాత్రమే అయినా ఇండియాలాంటి దేశాలలోని ఓటర్లు ఈ విషయంలో మరింత జాగ్రత్తపడటం అవసరం.

ఓటు ఎవరికివ్వాలి?

దేశంలో అనేక పార్టీలున్నవి. అవన్నీ తాము అధికారానికి వస్తే ఏమి చేయగలమో వివరిస్తూ ఎన్నికల ప్రణాళిక (మ్యానిఫెస్టో) లను ప్రకటించినవి. వివిధ నియోజక వర్గాలలో పోటీచేసే తమ తమ అభ్యర్థుల పేర్లను కూడా చాలవరకూ ఆయా పార్టీలు ప్రకటించినవి. వీటన్నిటినీ పరిశీలిస్తే ఒక్క విషయం మాత్రం ద్యోతకమౌతుంది. అదే తిరిగి కాంగ్రెస్ అధికారానికి రాగలదని కాంగ్రెసు ఒక్కటే అన్ని నియోజక వర్గాలలోనూ పోటీ చేస్తుండగా ప్రతిపక్షాలు తమకు బలమున్నదనుకొన్న కొన్ని నియోజక వర్గాలలో పోటీచేస్తున్నవి. ప్రతిపక్షాలలో ఏ ఒక్కటీకూడ కాను పోటీచేస్తున్న అన్ని స్థానాలలోనూ తమ అభ్యర్థులు గెలిచినా స్వతంత్రంగా సుస్థిర ప్రభుత్వాన్ని నెలకొల్పలేదు. కొన్ని రాష్ట్రాలలో సంకీర్ణ మంత్రి వర్గాలను స్థాపించాలనే సంకల్పం కొన్ని ప్రతిపక్షాలకున్నది. అయితే కేవలం కాంగ్రెసును ఓడించాలనే ఆశయంతోనే యివి ఏకమైనప్పుడు ఎన్నికల అనంతరం ఐక్యత నిలుస్తుందా? ఆశయాలలో ఎంతో విభిన్నతగల ఈ పక్షాలు అన్నవు అధికార వ్యామోహంలోపడి తిరిగి చీలిపోవా? అయినా అట్టి ఎన్నికల పొత్తులుకూడ కాలచోట్ల కుదరడంలేదు. అందువలన ఈ ప్రతిపక్షాలేవీ అధికారానికి రాలేవని తేలుతూనే ఉన్నది. ఈ విషయాన్ని యిటీవల కొలంబోలో మాట్లాడుతూ భారత పార్లమెంటులోని కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ కూడ అంగీకరించారు. అందువలన మేము అధికారానికి వస్తే ఈ పనులు చేసామని ప్రతిపక్షాలు మ్యానిఫెస్టోలను ప్రకటించడంలో అర్థంలేదు. కేవలం తమ పార్టీల ఆశయాల్ని పేర్కొంటే సరిపోయేది.

అసలు ఆశయాలలో మూల సూత్రాలలో విభేదాలు ఏ మాత్రమే లేవు

నిజానికి ఆశయాలలో మూల సూత్రాల విషయమై ఈ ప్రతిపక్షాలు కాంగ్రెసుతో భిన్నించడం లేదు. ఎటొచ్చీ వివరాలలోనికి వెళ్ళినప్పుడే స్వల్పమైన భిన్నత్వం కనబడుతుంది. దీనికి కారణం సుస్పష్టమే. కాంగ్రెస్ పరిపక్వమైన రాజకీయ పక్షం; తన అధికారమెంతో, తాను ఏయే పనుల్ని చేయగలుగుతుందో, తన బాధ్యత ఏమిటో దానికి బాగా తెలుసు. అందువలననే తాను చేయగలిగిన వాటినే అది తన ఎన్నికల ప్రణాళికలో వివరించినది. ఇక ప్రతిపక్షాలు ఎలాగూ అధికారానికి వచ్చే ప్రసక్తి లేనందున బాధ్యతలు, శక్తి సామర్థ్యాలతో నిమిత్తం లేకుండా ఏవేవో చేస్తానని పేర్కొంటున్నవి. ప్రతిపక్షాలలో కొన్ని హింసామార్గాన్ని నమ్మగా, మరికొన్ని కాంగ్రెసు కంటే త్వరితగతిలో ఆయా సంస్కరణల్ని సాధించాలని భావించవచ్చును. కాని మహాత్మా గాంధీ చూపిన మార్గంలో నడిచే కాంగ్రెస్ శాంతియుతంగానే వాటిని సాధించగోరుతుంది.

కాంగ్రెసు ఏమి సాధించినది?

దేశానికి స్వాతంత్ర్యం లభించినప్పటినుండి నేటివరకూ పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో గల కాంగ్రెసు ప్రభుత్వం ఎన్నో అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ, ప్రపంచ శాంతి పరిపోషణకు దోహదంచేస్తూ, దేశంలో ఎంతో అభివృద్ధిని సాధించినది. రాజులు, దేశముఖులు, జాగీర్దార్లు తదితర రియాక్షనరీ శక్తులు నిస్సహాయ స్థితికి వచ్చేటట్లు క్రమేణా తన చర్యల్ని గైకొన్నది. అదేవిధంగా భారీ పరిశ్రమల్ని, పబ్లిక్ రంగానికి పరిమితం చేస్తూ కుటీర పరిశ్రమల్ని కూడా ప్రోత్సహిస్తూ ప్రయివేటు రంగం నిస్సహాయస్థితికి వచ్చేటట్లు చేసింది. ఇప్పుడు పెట్టుబడిదారులు ప్రభుత్వాన్ని కాదని ఏమీచేయలేరు.

భీమా వ్యాపారాన్ని, బ్యాంకింగ్ వ్యాపారంలో కీలక స్థానంలోనున్న రిజర్వు బ్యాంకును ప్రభుత్వం జాతీయంచేసింది. వ్యవసాయ రంగంలో కూడ కాంగ్రెసు ప్రభుత్వం ఎన్నో సంస్కరణల్ని తెచ్చినది. ముఖ్యంగా హైద్రాబాదులోని భూసంస్కరణలు గణనీయమైనవి. ఈ సంస్కరణల ఫలితంగా ఏర్పడిన వాతావరణంలో ఎక్కువ భూమిని ఉంచుకోవడం తప్పు, క్షేమకరంకాదు అని భూస్వాములు భావిస్తున్నారు. తమభూములను అమ్మడమో, భూదానానికి యివ్వడమో చేస్తున్నారు.

గత పదేండ్లలో కాంగ్రెసుకు శాసన సభలలోనూ, పార్లమెంటులోనూ పరిపూర్ణమైన మెజారిటీ ఉన్నందువలన ఈ అభివృద్ధికర సంస్కరణలు జరిగినవి. అలాగాక బలహీనమైన ప్రతిపక్షాలు ఎన్నికల పొత్తులతో ఒకవేళ కాంగ్రెసును ఓడించి అధికారానికి వచ్చినా ఏమి చేయగలవు, శుష్క వాగ్దానాలు తప్ప?

నెహ్రూ అనంతరం ఎవరు?

కాంగ్రెసును నిర్మూలించడానికి ఎక్కువ అవకాశాలు లేక ప్రతిపక్షాలు యిటీవల ఒక కొత్త విషయాన్ని తీసుకొనివచ్చినవి. నెహ్రూయే కాంగ్రెసనీ, నెహ్రూ లేకుంటే కాంగ్రెసు అంతరించిపోతుందనీ ప్రచారం చేస్తున్నారు. నెహ్రూ వ్యక్తిత్వం అద్వితీయమైనదే అయినా దేశానికి వివిధ శాఖలలోని పనులు నెహ్రూ ప్రమేయ లేకుండా జరిగి పోతున్నవి. దేశీయ వ్యవహారాలేగాక విదేశాంగ వ్యవహారాలను కూడా అత్యంత ప్రతిభావంతంగా నిర్వహించగల పటుత్వులున్నారు. అయినా నెహ్రూ యిప్పుడు మంచి ఆరోగ్యంలో ఉన్నారు. ఎంతో శక్తివంతంగా ఉత్సాహంతోపనిచేస్తున్నారు. అందువలన ప్రతిపక్షాలు ఈ ప్రశ్నను ఎన్నికల ప్రచారంలోనికి తేవడంలో అర్థంలేదు. ఇక విడివిడిగా పరిశీలనలను పరిశీలించడం అవసరం.

కమ్యూనిస్టుపార్టీ

రష్యాత కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రణాళికలో గత కొద్దిసంవత్సరాలలో భారతదేశపుకీర్తి ఇనుమడించినట్లు పేర్కొనబడింది. ప్రజాస్వామ్యపక్షాలతోతాము కలసిపనిచేయగలమని కూడా వారు పేర్కొన్నారు. బహుశా వారి నిర్వచనంలో కాంగ్రెసు ప్రజాస్వామ్య పక్షం క్రిందికిరాదు. నిజానికి కమ్యూనిస్టు పార్టీలో అసలు ప్రజాస్వామ్యం ఎక్కడుంది? నేతి బీరకాయలో నెయ్యి ఎంతఉందో దేశవాళీ కమ్యూనిజంలో ప్రజాస్వామ్యం అంతఉంటుంది. కమ్యూనిస్టులు బహిరంగ సభలన్నిటిని ఏర్పరచడంలోఆశయం చివరకు ఆయాపక్షాల్ని కబళించడానికే, అసలు వారికి ప్రజాస్వామ్యంలో నమ్మకంలేదు. రక్తపాతంతోకూడిన విప్లవంతో ప్రభుత్వాన్ని కైవసంచేసుకోవాలని వారి సంకల్పం. భారత దేశప్రజల్ని సరిగా అర్థంచేసుకోనకుండా తమలక్ష్యసాధనకు ప్రయత్నించి లోగడ ఘోరపరాజయాన్ని పొందారు.

నెహ్రూ అన్నట్లు వారికి సొంత తెలివితేటలు శూన్యం. వారి బుర్ర కాళీఅని చాల సందర్భాలలోద్యోతకమవుతూ వచ్చింది. కమ్యూనిస్టు సిద్ధాంతాలు అసలు మనదేశానికి సరిపడివి కావు. ఆయాదేశాలలోనిపరిస్థితులనుబట్టి వాటిని మార్చుకోవాలని వారి గురువు మార్క్సు బ్రాశాడు కూడా. అయినా వారు వినరు. బూజుపట్టిన ఆసూత్రాలనే వల్లెవేస్తూ దౌర్జన్యపథంలో అధికారాన్ని సాధించాలని ప్రయత్నిస్తున్నారు. ఆఆశయం నెరవేరే మార్గంకనపించకపోవడంతో ప్రజాస్వామ్య పథంలోనైనా అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారు. కాని నిజానికి ప్రజాస్వామ్య వ్యవస్థలో నమ్మకంలేని కమ్యూనిస్టులు ఎన్నికలలో పోటీచేయడమే పొరబాటు.

దీనికి తోడు చైనా ప్రధాని చౌఎన్‌లై యటీవల భారతదేశము చైనాకంటె ఎక్కువ అభివృద్ధిని సాధించినదని ప్రకటించడం రష్యా నాయకులు బుల్గానిన్, క్రుశ్చేవ్‌లు భారతదేశం సాధించిన అభివృద్ధిని ప్రశంసించడం వలన మనదేశంలోని కమ్యూనిస్టుల నోట్లో పచ్చిపెలక్కాయ పడినట్లయింది. తమ గురువులే తమ వాదాన్ని బలపరచడంలేదు. మరి!

కమ్యూనిస్టులనిజంగా అధికారానికివస్తే దేశంలోఅరాచకంతప్పదు. అదృష్టవశాత్తూ దేశంలో కమ్యూనిస్టుపార్టీ క్షీణదశలో ఉంది. ఈ విషయాన్ని యిటీవల ఆంధ్రలో జరిగిన ఎన్నికలు నిరూపించినవి. తమ బలహీనతను తెలుసుకొనే యివ్వడు వారు యితర పక్షాలతో ఎన్నికల ఒప్పందాలకు ఎగబడుతున్నారు. అవికూడ జయప్రదం అయ్యేటట్లులేవు. నిజానికి మనదేశములో కమ్యూనిస్టులంతా యితర పార్టీలలో చేరిపోవడం దేశానికీ, ప్రజలకూ క్షేమకరం.

ప్రజా సోషలిస్టు పార్టీ

కాంగ్రెసు పార్టీలోని పెద్దలతో భిన్నించి అసంతృప్తితో కాంగ్రెసును వీడినవారు స్థాపించిన పక్షమేయిది. వారికి సరియైన నాయకత్వం లేదు. కార్యక్రమం లేదు. కేవలం కాంగ్రెసును ఓడించాలనే సంకల్పంతో తమకు విరోధులైన కమ్యూనిస్టులతో కూడ మైత్రికి సిద్ధపడుతున్నారు. అసలు ప్రజా సోషలిస్టు పార్టీకీ కాంగ్రెసుకూ ఆశయాలలో విభేదాలు తక్కువ. కాము అధికారానికి వస్తే కాంగ్రెసు కంటె ఎక్కువ ఏదో సాధిస్తామంటారు. కాని తిరువాన్కూర్- కొచ్చిన్ రాష్ట్రంలో కొంతకాలం అధికారాన్నిస్తే పరిస్థితిని మరింత పాడుచేశారు.

ప్రజా సోషలిస్టుపార్టీ అసలు ఎన్నికల అనంతరం కాంగ్రెసులో లీనం అయిపోతుందని అతి విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తున్నది. శ్రీయుతి సుచేతా కృపలానీ కాంగ్రెసులో యిప్పటికే చేరింది. ఆచార్య జె. బి. కృపలానీకి కాంగ్రెసు పోటీ పెట్టడం లేదు.

సోషలిస్టు పార్టీ

ప్రజా సోషలిస్టు పార్టీ నాయకులలో ఏకాకియై తన నాయకత్వం అందు సాధ్యం కాదని భావించి డా॥ రామమనోహర్ లోహియా స్థాపించిన పార్టీయిది- పార్టీ ఎన్నికల సందర్భంలో ఎన్నో విచిత్ర విషయాలను పేర్కొన్నది. పార్టీ తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేయుచోట్ల అసలు ఓటర్లు తమ ఓటును వేయరాదట! ప్రజాస్వామ్యంలో నమ్మకం ఉన్న ఏ పార్టీఅయినా యిట్టి నింద భరించి అసలు బిత్తరిపడుతుందా? అసలు సోషలిస్టుపార్టీ పోటీ చేస్తున్న స్థానాలు చాల తక్కువ వాటన్నిటిలోనూ అది గెలుపొందితే "ఏడేళ్లలో అధికారాన్ని హస్తగతం చేసుకోడానికి" ఒక మెట్టు ఎక్కినట్లయినా కాదు.

ప్రజా పార్టీ

ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గంలో తమపార్టీకి స్థానం యివ్వలేదని, ఆంధ్రలో జరుగుతున్న ఎన్నికలలో తమ పార్టీని పరిగణించకుండా కాంగ్రెసు అభ్యర్థుల్ని నిర్ణయించి బహిరంగా కాంగ్రెసు శాసన సభా పార్టీ ఒప్పందాన్ని భగ్నం చేసిందనీ భావించికొన్ని స్థానాలలో ఈ పార్టీ కాంగ్రెసుకు వ్యతిరేకంగా పోటీ చేస్తున్నది. అంతకుమించి ఈ పార్టీ కాంగ్రెసుతో భిన్నించినది ఏమీ లేదు.

జనసంఘం, హిందూమహాసభ, రామరాజ్య పరిషత్తు

వీటి ప్రాబల్యం దక్షిణ దేశంలో ఏమీలేదు. ముస్లిం లీగ్ తత్వానికీ వీటికీ ఎక్కువతేడా కనిపించదు. అఖండ భారతాన్ని సాధించాలనడమేగాని దాన్ని ఎలా సాధించాలో కూడ అవి పేర్కొనడం లేదు. కేవలం మూర్ఖత్వంలో పడి కాంగ్రెసును దుయ్యబట్టడం తప్పించి వారికి నిర్మాణాత్మకమయిన కార్యక్రమం ఏమీలేదు. ఇట్టి మతసంస్థలు రాజకీయాలలో ప్రవేశించి ఎన్నికలలో పోటీకి రావడం బ్రాంతక్కువ, మన తెలుగుదేశములో వీటి ప్రసక్తిలేకుండుట యింతకుమించే ప్రస్తావించడం అనవసరం. అదేవిధంగా కులాలకినం బంధించిన పక్షాలు, నిమ్నజాతుల సమాఖ్య మున్నగునవాటి అవసరం దేశములో ఏమాత్రం లేదు.

ఓటరు కర్తవ్యం

సమాజవాద సామ్యవాద శ్రేయోరాజ్యాన్ని నెలకొల్పడానికి కాంగ్రెసు కృతనిశ్చయమైఉంది. ఆ విషయాన్ని ప్రధాని నెహ్రూ ప్రకటిస్తూ కాంగ్రెసు చెప్పిన నాటిని అరులు జరిపి తీరుతుందని హామీ యిచ్చారు.

నేడు మనదేశాన్ని ఎదుర్కొంటున్న వివిధ సమస్యల్ని పరిష్కరించడానికిగాను సుస్థిరప్రభుత్వాన్ని ఒక్క కాంగ్రెసు మాత్రమే నెలకొల్పగలదు. దానికి సృజనాత్మక శక్తిగల నాయకత్వం ఉంది. అందువలన కాంగ్రెసు పెద్ద మెజారిటీతో గెలుపొందేటట్లు చూడటం అవసరం.

తెలంగాణ నుండి రాష్ట్ర శాసన సభకు జరిగే ఎన్నికలలో కాంగ్రెసు పరాజయాన్ని పొందినా రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వమే కొనసాగగలదు. లోకసభ ఎన్నికలలో ఆంధ్ర ప్రదేశ్ నుండి కాంగ్రెసు అభ్యర్థులు ఎన్నిక కాకపోయినా రాష్ట్ర విభజనా వ్యవస్థలో మార్పు రాదు. కాని కాంగ్రెసు అభ్యర్థులనే ఎన్నుకోవడం వలన తమతమ శాంతాల అభివృద్ధి త్వరితగతిని జరగగలదని ఓటర్లు గమనించాలి- ఎన్నికైన కాంగ్రెసు సభ్యుడు ప్రతిపక్ష సభ్యులవలె కేవలం కాంగ్రెసు ప్రభుత్వాన్ని ఎదిరించడమే గాక ఆ ప్రభుత్వం ద్వారా తన నియోజక వర్గంలో ఎన్నో పనుల్ని చేయించ గలుగుతాడు. ఈ అంశాన్ని ఓటర్లు గమనించడం ముఖ్యం.

అయితే ఆరోగ్యకరమైన ప్రతిపక్షం అవసరమే

ప్రజాస్వామ్యం ఆరోగ్యకరంగా నిర్వహించబడడానికి ప్రతిపక్షం అవసరమే దేశపునర్నిర్మాణం పట్ల తమ బాధ్యతలు కూడాఉన్నాయని గుర్తించని ప్రతిపక్షాలకు ఓట్లివ్వడం ఆత్మహననం- కాంగ్రెసులోని కొందరు వ్యక్తులు ఏవైనా తప్పులుచేస్తే వాటిని ఎత్తిచూపి ప్రభుత్వ పక్షం సక్రమ పథాలో నడిచేటట్లు చూడడానికి ఆరోగ్యకరమయిన ప్రతిపక్షం వాంఛనీయం మన దేశంలో ప్రజా సోషలిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీ, ప్రజా పార్టీవంటి పక్షాలు ఏకమై తమలోని లోపాలను సరిదిద్దుకొని ఒకతక్కువ ప్రతిపక్షంగా రూపొందవచ్చును. అంతేగాని ప్రజాస్వామ్యంలో నమ్మకంలేని కమ్యూనిస్టు పార్టీగాని, జనసంఘం, హిందూ మహాసభలాటి మతసంస్థలుగాని అట్టి ప్రతిపక్షంలో ఉండరాదు. (కాశారావు)

ఆరుగురి మరణం

బనోవ్ (బెలంసియా), జన 27

నిన్న బనోవ్ వద్దగల పొడర్ ఫాక్టరీలో సంభవించిన పేలుడు ప్రమాదంలో ఆరుగురుస్త్రీకులుదనిపోయారు- ఇరువురికి గాయాలుతగిలినవి.

గజిటెడ్ ఉద్యోగి బర్తరఫ్

న్యూఢిల్లీ, జనవరి 27

న్యూఢిల్లీలోని కేంద్ర పబ్లిక్ పనుల శాఖలోని గజిటెడ్ ఆఫీసర్ అయిన ఒక అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇన్స్‌పెక్టర్ తనకు వచ్చే ఆదాయానికి లభించే దానిని మించిన ఆస్తిని కలిగిఉన్నందుకుగాను విచారణ అనంతరం బర్తరఫ్ చేశారు-

యీ చిత్రమును అందించుచున్నాము.

వరలక్ష్మి పిక్చర్స్ వారి

"సతీసావిత్రి"

(తెలుగు)

తారాగణం: నాగేశ్వరావు, ఎస్. వరలక్ష్మి, ఎస్. వి. రంగారావు, నాగయ్య, రేలంగి, సూరిబాబు, సూర్యకళ.

దర్శకత్వం:- కె. బి. నాగభూషణం.

ఒకే పర్యాయము

సాగర్ & రాజేశ్వర్

హైద్రాబాద్ సికింద్రాబాద్

నేడు 2 ఆటలు: 6-0, 9-30 గం॥

మార్కండేయ వరంగల్.

తదుపరి మార్పు: హనుమాన్ నాగేశ్వర్

రాయ్‌చూర్, కొత్తగూడెం.

(Trupix) ఫ్రియా విడుదల.

వృత్తి వ్యవహారాల్లో మునిగి పోయి,
ఇంటి విషయాలు పట్టించుకోని ఉత్తముడు.

తనకు జ్ఞాపకం ఉండదు. ఇతరులు చెప్తే వినిపించుకోడు.
అటువంటివారి మంచి తనాన్ని అలుసుగా తీసుకొని
ఇతరులు ఎలా దుర్వినియోగం చేస్తారో

చూడండి.

రంగారావు నటించిన

అన్నపూర్ణా వారి

తోడికోడళ్ళు

(తెలుగు)

తా॥ నాగేశ్వరరావు, సావిత్రి, కుటుంబరావు, రేలంగి, కన్నాంబ, రంగారావు, జగ్గయ్య, రాజసులోచన, సూర్యకాంతం.

దీపక్ మహల్ ప్యారమౌంటు

హైద్రాబాద్. సికింద్రాబాద్.

రాజరాజేశ్వరి వరంగల్.

నవయుగ రిలీజ్.

Cima

ఆంధ్రప్రదేశ్‌లో పోలింగ్ బూత్‌లు

20 జిల్లాలలో మొత్తం 20,625 ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 27

ఆంధ్రప్రదేశ్‌లోని 20 జిల్లాలో మొత్తం 20,625 పోలింగ్ బూత్‌లుంటాయని ఎన్నికల ప్రధానాధికారి శ్రీ కె. సుబ్బారావు విలేఖరులకు చెప్పారు. 1956 ఓటర్ల జాబితాల ప్రాతిపదికపై ఈసంఖ్య నిర్ణయించబడింది.

ప్రతిపోలింగ్ స్టేషన్‌లోనూ సుమారు 4 నుండి 6 పోలింగ్ బూత్‌లుంటాయి జిల్లాల వారిగా పోలింగ్ బూతుల సంఖ్యలిలా. శ్రీకాకుళం 1431, విశాఖపట్నం 1458, తూర్పుగోదావరి 1772, పశ్చిమగోదావరి 1163, కృష్ణ 1171, గుంటూరు 2004, నెల్లూరు 1324, చిత్తూరు 1204, కడప 827, అనంతపురం 1031, కర్నూలు 1134, మహబూబ్‌నగరం 863, హైదరాబాద్ 923, మెదక 667, నిజామాబాదు 507, ఆదిలాబాద్ 452, కరీంనగరం 803, వరంగల్ 707, ఖమ్మం 449, నల్లగొండ 765-

ఇబ్రాహింపట్నంలో భూదాన పదయాత్ర

హైదరాబాద్, జన 27

గాంధీజీ పుణ్యస్మృతి సందర్భంగా 30 జనవరి నుండి 6వ ఫిబ్రవరి వరకు హైదరాబాదు జిల్లా ఇబ్రాహింపట్నం తాలూకాలో భూదాన పదయాత్రలు జరపబడుచున్నవి.

ఈ పదయాత్రలో శ్రీయుతులు కట్టెర్ల హన్మంతరావు, ఉమ్మెత్తల కేశవరావు మొదలైన కార్యకర్తలు పాల్గొనుచున్నారు. సర్వోదయ సిద్ధాంత ప్రచారమే ఈ కార్యక్రమముయొక్క ఉద్దేశ్యము.

నవీన రకముల అందమైన పరదా
పైయన్స్
పార్క్‌లేన్ (ఫోన్: 6258) సికింద్రాబాద్
FASHIONS PARK LANE SEC'BAD PHONE: 6258
దర్శించండి:-
ఎగ్జిబిషనులో అజంతా గేటువద్దగల మా షాపులు.

తెలుగు సినిమా ప్రేక్షకులకు
శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ అందించే
శుభవార్త
ప్రఖ్యాతి వహించిన
దిల్‌షాద్ టాకీస్‌లో
ప్రథమముగా తెలుగు చిత్రము విడుదల.
సెల్వకోటి వారి
బ్రహ్మాండమైన జానపద చిత్రము.
స్వయం ప్రభ
(తెలుగు)



తారాగణం: శ్రీరంజని, రాజసులోచన, అమర్‌నాథ్, సి. యస్. ఆర్, ముక్కామల, శివరావు, వంగర, కుచలకుమారి, టి. జి. కమలాదేవి, సీత వగైరా.
పర్యవేక్షణ: యోగానంద్.
డైరెక్షన్: శోభనాద్రిరావు.
1-2-57 న ఒకేసారి విడుదల.
మినర్వా సికింద్రాబాద్. దిల్‌షాద్ సుల్తాన్‌బజార్, హైదరాబాద్.
రహత్ ముషీరాబాద్, హైదరాబాద్.
మరియు
పరంగల్ ???
శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల.
Cima

Edited Printed Published by N. Narotham Reddy M.A. at the Golkonda Publications Ltd.

రుద్రమహా యజ్ఞం

ఉడిత్యాలలో 31 జనవరి నుండి 7 ఫిబ్రవరి వరకు

పాడ్‌నగర్, జనవరి 24

ఉడిత్యాల దివ్యజీవనము ఆధ్వర్యంలో మహా మృత్యుంజయ మంత్ర పారాయణము, అఖండ హరినామ సంకీర్తన సప్తాహం, శ్రీ శివానందస్తంభ స్థాపనోత్సవం పాడ్‌నగర్ తాలూకాలోని ఉడిత్యాల గ్రామములో 31 జనవరి 1957 నుండి ఫిబ్రవరి 7వ తేదీ వరకు ప్రసిద్ధ శాంతిపీఠమగు గణపతి.

31-1-1957 గురువారం ఉ॥ 3 గం॥ నుండి 8 గం॥ జపం, భజనం, ప్రాణాయామం, జలనేతి అండ్ జలస్తంభన, మాజీ న్యాయమూర్తి జస్టిస్ విఠల్‌రావు దేశ్‌పాండేగారిచే దివ్య జీవన పతాకావిష్కరణ-

ఉదయం 8 నుండి పగలు 2 గంటలవరకు పూజ, హవనం, హారతి, పగలు 4 నుండి రాత్రి 8 గంటల వరకు సత్సంగం (సమావేశం) ప్రార్థన సందేశములు, శ్రీ పి- శ్రీనివాసాచార్యులు ఎమ్. ఎ. పి. ఎచ్. డి. డైరెక్టర్ పురావస్తు పరిశోధక శాఖ మరియు సికింద్రాబాదు దివ్యజీవన సంఘ అధ్యక్షులు: ఎస్- సుబ్బారావు ఎమ్. ఎ- గారలచే ప్రసంగం-

కవితా పఠనం:- శ్రీ మాణిక్యరావు బి.డి-ఇ- పాడ్‌నగర్, యోగానంద ప్రదర్శన:- శ్రీ పి- సుదర్శన రెడ్డిగారు, సంగీతనృత్యం (గాత్ర, వింత్ర, నట్టువాంగ) పండిత్ భాపూరావు మాణిక్‌నగర్, విద్వాన్ గురు రాజాచార్, హై- డాక్టర్, వరవర నరసింగరావు బి- ఏ. ఎం. డి. ప్రొఫెసర్ మాణిక్‌రావు, కథానిక హై- ప్రొఫెసర్ శ్రీరామాచారి, హై. శ్రీమాస్టర్, యస్- యస్- రామారావు పుద్దిరాల, శ్రీ యమ్. నరసింగరావు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు యీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు-

రాత్రి 9 నుండి 12 గంటల వరకు హరికథ, విద్వాన్ వి-రంగాచార్యులు

1- 2- 1957 నుండి 7- 2- 1957 వరకు ప్రతిరోజు కార్యక్రమం 31- 1- 1957 నాటివలెనే ఉండగలదు-

5- ఫిబ్రవరి 1957 నాడు శ్రీశివానంద స్తంభ ప్రతిష్ఠ- 6- ఉదయం 8 గంటలనుండి మధ్యాహ్నం 2 వరకు పూజ, హవనం, పూర్ణాహుతి, హారతి, 7- ఉదయం 8 నుండి పగలు 3 గంటలవరకు అవభృతం, ఊరేగింపు, శాంతి, (పేదలకు అన్నదానము).

వైద్యాధికారి తొలగింపు ఉత్తర్వు రద్దు

డా॥ కె. సుబ్బారావు కేసువిషయమై హైకోర్టు నిర్ణయం

హైదరాబాద్, జన 27

క్షయరోగ నిపుణుడు, ప్రభుత్వ సీనియర్ మెడికల్ ఆఫీసరూ అయిన డా॥ కె. సుబ్బారావును తొలగిస్తూ పూర్వ హైద్రాబాదు ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును ప్రధానన్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు, న్యాయమూర్తి ఎం. వి. అన్సారీలతో కూడిన ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి నేడు రద్దు చేసింది. ఆయన విషయమై దర్యాప్తు చేసిన విచారణాధికారి ముందు తన వాదాన్ని వినిపించడానికి భారత రాజ్యాంగంలోని 311వ ఆర్టికిల్ క్రింద తగిన అవకాశాన్ని పిటీషనర్‌కు యివ్వలేదని న్యాయమూర్తులు తమ తీర్పులో పేర్కొన్నారు.

పిటీషనర్ ప్రభుత్వ ఉత్తర్వుల్ని ఉల్లంఘించి తరచుగా ఉద్యోగ బాధ్యతల్ని నిర్లక్ష్యం చేస్తుండటం వలన విశాఖపట్నంలోని టి- బి- ఆసుపత్రిలో పనికి అవరోధం కలుగుతూవచ్చినట్లు ప్రభుత్వవాదం ఆయన తనసహచరులతో కలసికట్టుగా పనిచేసే స్వభావాన్ని కలిగిలేరని తూడ పేర్కొనబడింది.

పిటీషనర్ తన ఖర్చు లిచ్చుకోవలసిందిగా న్యాయమూర్తులు ప్రభుత్వానికి ఉత్తర్వు చేశారు.

హిందీ ప్రచారసభ నగర శాఖ గౌలిగూడాలోని నాయక్ బిల్డింగ్స్‌నుండి నాంపల్లి స్టేషన్‌రోడ్ పైగల హిందీభవన్‌కు మార్చబడినది. హిందీ పరీక్షలు ప్రారంభం కావడానికి ఇక వారంలోపలనుండగా ఈ ఆఫీసునుండి హాల్‌టికెట్లు ఇవ్వబడగలవు.

ఓట్లు లెక్కింపు ఒకేరోజున సాధ్యంకాదు

అయినా అభ్యర్థులు కోరితే ప్రయత్నం జరగగలదట

హైదరాబాద్, జనవరి 27

ఆంధ్రప్రదేశ్‌లో జరుగనున్న జనరల్ ఎన్నికల విషయమై దర్శించడానికి ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ కె. సుబ్బారావు నిన్న సెక్రటేరియట్‌లో వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ మహబూద్దీన్ అహ్మద్ ఖాన్ (కాంగ్రెసు), పి.ఎస్. వెంకటరంగనాయుడు (పి.ఎస్.పి.) ఆరుట్ల లక్ష్మీనారాయణరెడ్డి (పి.డి.ఎఫ్) బత్తెం రామకృష్ణారెడ్డి (ప్రజా పార్టీ) బి.ఎస్. జగన్నాథం (సమ్మిళితుల ఫెడరేషన్) ఆనందర్భంలో జరిగిన దర్శనలలో పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సంక్షేపరాసుగురించి సమావేశం చర్చించినది. ఓటర్లలో ఎవరైనా దరఖాస్తు పడం లేక లేకపోవడం జరిగితే ఆ విషయాన్ని తెలిసిన వెంటనే తనకు గాని ఆయా పోలింగ్ ఆఫీసర్లకు గాని తెలియ చేయవలసిందిగా ఎన్నికల అధికారి రాజకీయ పక్షాల ప్రతినిధులను కోరారు.

నియోజక వర్గాల పటాలను ఆయా పార్టీలకు ఉచితంగా యివ్వాలనే సూచనను ఎన్నికల అధికారి త్రోసిపుచ్చారు. అయితే వాటిని హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ తయారు చేసి విక్రయించ కలదన్నారు.

సమర్పించ బడిన రాజకీయ పక్షాలకు ఒకేవిధమైన సమర్థ కేటాయించబడదని. అయితే ఆపార్టీ అభ్యర్థులకు కేటాయించబడిన సమర్థులలో దేనినో వారు ఎంచుకో వచ్చునని ఆయన న్నారు.

వివిధ ప్రదేశాలలో ఒకేరోజున ఓట్లను లెక్కించడం సాధ్యంకాదు. అయితే ఆ నియోజక వర్గంలోని పోటీ దార్లందరూ ఒకేరోజున ఓట్లను లెక్కించాలని లిఖిత పూర్వకంగా కోరితే రిటర్నింగ్ ఆఫీసర్ అవిధంగా తేదీని నిర్ణయించగలరు.

అణు విజ్ఞానంలో ఉన్నత విద్య

బొంబాయి, జనవరి 27

అణు విజ్ఞానం, గణిత శాస్త్రాలలో ఉన్నత విద్యకు, ప్రాథమిక పరిశోధనలకు కాకా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చి అన సంస్థను జాతీయ కేంద్రంగా భారత ప్రభుత్వం పరిగణించింది. భారత ప్రభుత్వం, బొంబాయి రాష్ట్ర ప్రభుత్వం, శ్రీ జె. రాజీ కాకా ధర్మ సంస్థ యికముందు సమష్టిగా ఆ సంస్థను నిర్వహించడానికి చేసుకొన్న త్రైపాక్షిక ఒప్పందంలోని 10 వ నిబంధన మేరకు పై నిర్ణయం చేయబడింది.

ఆధునిక గణిత శాస్త్రానికి సంబంధించిన వివిధ విషయాలలో క్రమబద్ధమైన శిక్షణ యిస్తున్న సంస్థ భారత దేశానికంతకూ ఇదొక్కటే. గణిత శాస్త్రానికి సంబంధించిన అతి క్లిష్ట విషయాలకు సంబంధించిన పరిశోధన పత్రాలను, ప్రసంగాలను ఆ సంస్థ ప్రచురించింది. ఆ సంస్థ రెండు ప్రముఖ గణిత సాస్త్ర పత్రికలను నడుపుతున్నది.

30 సంవత్సరాల క్రిందట నడపబడించిన ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీ శ్రీనివాస రామానుజ రచించిన మూడు గ్రంథాలను ఈ సంస్థ ప్రచురించడం చెప్పుకోదగ్గ విషయం-

మహిళా మండలుల స్థాపన

విశాఖపట్నం, జనవరి 27

అలంపల్లి కొత్తగిరి గ్రామాలలో మహిళామండలులను ఏర్పరచబడినవి. ఈ రెండింటి గ్రామసేవికలు శ్రీమతి జైనాబ్ బేగం, కుల్సుమ్ బేగంగారలు పనిచేస్తున్నారు- వీరు వంట, అల్లిక, కట్టుపని, ఆరోగ్యసూత్రాలను మహిళలకు మరియు బాలికలకు ఏర్పరచగలరు.

ఇట్టి మహిళామండలుల ఏర్పరచబడిన తొలికమ్యూనిటీ ప్రాజెక్టుఇదే.

హోంమంత్రి బి. గోపాల రెడ్డి 29 వ తేదీన కరీంనగర్ కు కారులో వెళ్ళుతారు- మరునాడు హుజూరాబాదు వెళ్ళుతారు- జనవరి 31 పగలు 1-30 కి రాజధాని నగరానికి తిరిగివస్తారు-

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

మంగళవారము, జనవరి 29

ఉ॥ 6 50 సుప్రభాత్ (రి) 7-00 తె. వా, 7- 15 కార్యక్రమ వివరణ బి. పి- శంకరేశం 7-45 కన్నడమున వార్తలు, 8-00 ఆం. వా, 8-15 హిం- వా, 8- 30 శ్యామలా దేవి: ఖయాల్ మియాకీతోడి (తీన్ తాల్), 8 15 బి. శంకరరావ్: గీత్, భజన్ 9 00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 మిశ్రమాధురి (రి), 12-50 మ. వా, 1- 00 వాద్యసంగీత్ (రి), 1-10 గేయమాలిక (రి) 1- 50 తె- వా, 2- 00 ప్రసార సమాప్తి.

3- 45 పాఠశాలలకు (హిందీ, ఉర్దూ), 4- 15 పత్రికా సమీక్ష-

సా॥ 5- 30 కనీజ్ ఫాతిమా: భజన్, గీత్ 5- 40 స్థానిక వార్తలు 5 45 హిందూస్థానీ సంగీత పాఠం 6-00 కిరాణా 6 15 సుగమ్ సంగీత్ (ఎ- రి-), 6 30 గ్రామసీమ 7-00 తె- వా, 7- 15 గ్రామసీమ 7- 30 వర్తమాన విశేషము సమీక్ష (ఉర్దూ) ఆరిఫ్ అలీఖాన్ 7- 45 అబ్ కా త్రి మిలా, (హిం. ఉర్దూ) 7- 50 కనీజ్ ఫాతిమా: భజన్, గీత్ 8- 00 శ్యామలాదేవి: ఖయాల్ కామోద్ విలంబిత్ (తీన్ తాల్) దృత్ (ఏక్ తాల్) 8- 30 జి- సుబ్రహ్మణ్యశాస్త్రి 9- 00 ఆం. వా, 9- 15 ఉ- వా, 9- 30 గోవ సీరియల్ నాటిక (హిందీ) 10- 00 శ్యామలాదేవి ఖయాల్ జైజైవంతి విలంబిత్ (ఏక్ తాల్) దృత్ (తీన్ తాల్) 10 30 పత్రికా సమీక్ష.

కర్నూలు నియోజక వర్గం

కర్నూలు, జనవరి 27

కర్నూలు నియోజక వర్గం నుండి లోకసభ స్థానానికి పోటీ చేయడానికి ఖాజామియ్యా అన స్వతంత్రుడు నామినేషన్ పత్రాన్ని దాఖల్ చేశాడు- ఈ నియోజక వర్గానికి సెలక్టుచేయబడిన కాంగ్రెసు అభ్యర్థి ఉస్మాన్ అలీఖాన్ ఇంకా నామినేషన్ పత్రాన్ని దాఖల్ చేయలేదు-

మున్నూరు యువక మండలి

ఫిబ్రవరి 10వ తేదీన వార్షిక సభ

హైదరాబాదు, జనవరి 27

హయిదరాబాదు యువక మహా సభ యువక మండలి ఫిబ్రవరి 10వ తేదీన రాజా శ్రీ కావ గిర్జిలోకీలో దాని వార్షిక సమావేశాన్ని జరుపుకొంటుంది.

ఈ సందర్భంలో అటలపోటీలు, వక్తృత్వ పోటీలు మున్నగునవి నిర్వహింపబడుతవి.

తెలుసుకోండి

1. ద్వితీయ ప్రణాళిక కాలములో ఒక లక్ష టన్నుల న్యూస్ ప్రింటును ఉత్పత్తి చేయాలని ప్లానింగ్ కమిషన్ నిర్ణయించింది. ఇందులో 30 శాతం టన్నుల న్యూస్‌ప్రింటును పామిల్సులో ఉత్పత్తి కాగలదు-

2. కమ్యూనిటీ రేడియో సెట్లుగల గ్రామాలు భారత దేశంలో యీనాడు 25 వేలు వున్నాయి. ద్వితీయ ప్రణాళిక కాలంముగిసేనరికి 1000 మంది జనాభాగల అన్ని గ్రామాలకు యీ పథకాన్ని కల్పించడానికి కలవెట్టబడింది.

3. 1952-53 వ సంవత్సరం ధరల దృష్ట్యా భారతదేశ జాతీయాదాయం 10,800 కోట్ల రూపాయలు, ద్వితీయ ప్రణాళికలో జాతీయాదాయం 13 400 కోట్ల రూపాయలకు చేర్చగలిగినట్లు అంచనా వేయబడింది. అంటే నూటికి 25 వంతులు పెరుగుదల అన్నమాట.

4. భారతదేశం 1954 లో 102 కోట్ల రూపాయల విలువగల ఖనిజాలను ఉత్పత్తి చేసింది-

శ్రీకాకుళం పథకాలు

హైదరాబాద్, జన 23

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము శ్రీకాకుళము జిల్లా పార్వతీపురము తాలూకాలోని ఆదివాసి గ్రామములో నారాయణపురము ఆనకట్ట నీటిమట్టం క్రింద కాలువ ఎడమ భాగము త్రవ్వుటకు అనుమతించింది

జంట నగరాలలో రిపబ్లిక్ దినోత్సవం

(1 వ పేజీ తరువాయి)

అన్నదానం

రాష్ట్రపతి పేరు పడసిన ఆడిటర్ పటరాజ అయ్యర్ అట్టాపూర్ గ్రామంలో రిపబ్లిక్ దినోత్సవం నాడు దాదాపు మూడు వేల మంది ప్రజలకు అన్నదానం జరిగింది.

కూకట్‌పల్లిలో

రిపబ్లిక్ దిన సందర్భమున తాలూకా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ వారు, పాఠశాల బాల బాలికలు, ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు కలిసి ఉదయము 5 30 గం॥ లకు పభాత ఫేరీ, బాజా భజంత్రీలతో వీధులెల్ల తిరిగి, గ్రంథాలయము ఎదుట గం॥ 7-30 లకు, పంచాయతీ కార్యకర్త బుచ్చు రాములుగారిచే బాలికల పాఠశాలలో 7-40 గం॥ లకు యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మాధవ రాంచంద్రారావ్ గారిచే, కాలువ పాఠశాలావరణలో 8-00 గం॥ లకు పంచాయతీ సభ్యులైన శ్రీ శివయ్యగారి పుల్లయ్యగారిచే జండావందనము జరుపబడిన పిమ్మట యువజన సంఘము వారిచే ఆటల పోటీలు 12 గం॥ వరకు జరుపబడిన మి. సాయంత్రము 6 గం॥ లకు గ్రంథాలయ అధ్యక్షుడు శ్రీ చింతపట్ల రాంరావుగారిచే బహుమతులు పంపిణీ బడిన అనంతరము 9 00 గం॥ లకు భారత నాట్య, నృత్యములచే కార్యక్రమము ముగిసినది.

కాశ్మీర్ సమస్యపై చౌ ఎన్ లై

శాంతియుత సంప్రదింపుల విధానాన్ని అనుసరించాలని సూచన

ఖట్మాండూ, జనవరి 27

భద్రతామండలికి పాకిస్థాన్ కాశ్మీర్ సమస్యను నివేదించినందున కుంచించబడిన కాలువ కలుగుతాయనితాము ఆశించలేదని చైనా ప్రధాని చౌ ఎన్ లై నిన్న ఇక్కడ అన్నారు-

భారత రాయబార కార్యాలయములో రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో వీరికి ఇవ్వబడిన స్వాగతంలో ఈ విషయాన్ని ప్రస్తావనకు తెస్తూ సోదర దేశాలయిన ఇండియా పాకిస్థాను శాంతియుత సంప్రదింపులద్వారా కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు.

సింగరేణి కాలరీలు

నిర్వహణలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం

హైదరాబాద్, జనవరి 27

సింగరేణి కాలరీలకు పెట్టుబడి పెట్టి, వాటి పరిపాలనా నిర్వహణలో పాల్గొనాలనే భారత ప్రభుత్వ నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించినట్లు తెలుస్తున్నది. కేంద్ర ప్రతిపాదనల వివరాలు రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

కాశ్మీరుకు శుభాకాంక్షలు

ముగ్గురు కేంద్ర మంత్రులచే

జమ్మూ, జనవరి 26

కేంద్ర ప్రభుత్వ మంత్రులు ముగ్గురు-సోంఖుంత్రి శ్రీ కరంత్, ఆరోగ్యమంత్రిణి శ్రీ మతి అమృతకౌర్, ఆహారమంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్‌లు జనవరి 26 నాడు చరిత్రాత్మక దినాన జమ్మూ-కాశ్మీర్ రాజ్యం గానిస్థ అమలవ రున్న నందు కు కాశ్మీర్ ప్రధాని బక్షీగులాంమహ్మదును అభినందిస్తూ నందేశాలు అందజేశారు.

కాశ్మీర్ పోరాటాన్ని వారికి నందిస్తూ యీశుభసమయాన జమ్మూ కాశ్మీర్ ప్రజలకు సౌభాత్ర సౌహార్దా కాంక్షలను అందజేశారు.

మదీన దర్‌బార్ అగర్ బత్తి
నం. 1
విజిస్టర్డ్
అన్నిరకముల బత్తీలకంటే శ్రేష్ఠమైనది

నావెపోల్ గ్రైప్ సిరప్
పిల్లల క్రిందిరోగాలలో ఉపయోగపడును.
● మలబద్ధకం
● అపచనం
● పొటపోయడం
● ఎరోచనాట
● పండ్లు వచ్చుట
● యకృతముతిల్ల పెరుగుట
● నిద్రలోభయపడుట
● నోరువచ్చుట
● సొట్లకారుట
● దాహం
నావెపోల్ బేబీటానిక్
పిల్లలక్రిందిరోగాలలో ఉపయోగపడును.
● శారీరికదౌర్బల్యం
● బాలక్షయ
● ఎముకలుమెత్తబడుట
● చిగుళ్ళవాపు
● రోగనిరోధక సంబంధ్యం
● గుండె
● బొజ్జవాపు
● నోరువచ్చుట
● పడిశము-చలి
అహమద్ అండ్ కంపెనీ
ఆంధ్ర మరియు హైదరాబాదు స్టేట్
హామ్‌దర్ హుసేన్ బాబా (బ్రదర్) డిస్ట్రిబ్యూటర్స్
త్రిశూల్ ఫార్మాకెమికల్ వర్క్స్ హైదరాబాదు

THE INDIAN OVERSEAS BANK LTD. MADRAS
ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లి.
మద్రాసు
(ఇండియాలో చేర్చబడినది)
ఇండియా, బర్మా, సింహళము, మలయా థాయిలాండ్ & హాంగ్ కాంగ్‌లో గల మా వివిధ బ్రాంచీల ద్వారా మరియు ప్రపంచ మండలి ముఖ్య వ్యాపార కేంద్రము లందున్న మా కరెస్పాండెంట్ల ద్వారా మేము ఎగుమతి దిగుమతి వ్యాపారం చేయు వర్తకులకు, వృత్తిదారులకు సంపూర్ణ బ్యాంకింగ్ సౌకర్యములను సమకూర్చు చున్నాము.
ప్రజాసేవయే మా ఆశయము
జనరల్ మేనేజరు: మిస్టర్. సి. పి. దొరైకన్ను
RO. 19462

MASTHANA DARBAR BATHI
మస్తాన దర్బార్ బత్తి
అన్నిటిలో మేలురకపు అగర్ బత్తిలు.
మైసూర్. ఎ. అగర్ బత్తి వర్క్స్ సికింద్రాబాద్

నేటి రాత్రి నేటి రాత్రి
మీ కుటుంబములతో నేడే తప్పక చూడండి.
శ్రావ్యమైన సంగీతము, సొంపైన నృత్యములతో కూడిన చిత్రము.
దీప్ అండ్ ప్రదీప్ ప్రొడక్షన్స్ వారి
"ఏక్ ఝలక్"
తారాగణం: ప్రదీప్‌కుమార్, వైజయంతిమాల, అనితగుహ, రాజేంద్రకుమార్, లలితాపవార్, ప్రాణ్, ఓంప్రకాశ్.
సంగీతము: హేమంత కుమార్.
ప్రభాత్ హైద్రాబాద్. అజంతా సికింద్రాబాద్.
తాజ్ మహల్ హైద్రాబాద్.
చూపబడినకేంద్రాలు తాజ్‌మహల్ టాకీస్‌లో మాత్రమే.
టికెట్లు: 2-4 0, 1-8-0, 1 3-0, 0 15 0, 0-10-0, 0 6 0
(Cima) సి. పి. పబ్లిక్ రిలేషన్స్ లిమిటెడ్.